# మిసిమి

మాసపత్రిక



నవంబరు,
1991
వెల రూ.3/-

## Praise for Sonia

IT'S Sonia Gandhi all the way in the press this week. The leftist *Kerala Kaumudi* (Malayalam) compares her to the great Julius Caesar who thrice refused the crown offered to him by Mark Antony. "She could have become the prime minister of India, but she refused to follow the footsteps of Sirimavo Bandaranaike who became Sri Lanka's prime minister in the wake of her husband's assassination." Even *Rajasthan Patrika* (Jaipur), which finds it difficult to write a word in praise of the Congress, lauds Mrs. Gandhi's decision not to stand for the bye election from Amethi.

The Hindi press in Uttar Pradesh had for weeks been focussing on the mood of the people of Amethi who wish to continue to enjoy the status of the most celebrated constituency in the country. Now that their hopes have been dashed to the ground. *Amar Ujala* (Agra, Meerut) warns of the possibility of the BJP gaining ground in Amethi as it predicts the defection of many Congressmen to the BJP camp. "While Sonia has strengthened the party at the national level, by ridding it of the influence of the Rajiv *darbaris* (courtiers), in Amethi, captain Satish Sharma may not win as he is a non-entity there" says *Amar Ujala*.

*Dainik Jagran* (Kanpur), the most influential daily of Uttar Pradesh, is pleased that "Rajiv Gandhi's widow has not given in to Congressmen's affliction for dynastic rule and to revere the Nehru dynasty."

The fulsome praise for Sonia Gandhi by the nation's political pundits is matched by the derision of the "shouting brigade" which tried to pressurise her into contesting the polls. *The Sentinel* (Guwahati) scoffs at Rajya Sabha MP, S.S. Ahluwalia's "not so subtle attempt to threaten the press against any adverse news reports about Sonia." *Prajavani* (Bangalore) is relieved that Parliament House will no longer have to suffer the "senseless shouting" of the likes of Ahluwalia and his comrade in rowdiness, Ratnakar Pandey. *Kesari*

# మిసిమి

***"All that we are is the product of what we have thought," is "We are what we think."*** **– Dammapada.**

సంపుటి 2 | నవంబరు 1991 | సంచిక 28

## విషయసూచిక


సాహిత్య భవితవ్యం – డా॥ జి.వి. కృష్ణరావు

మనదేశంలో మార్క్సిజం – సంచారి

సాక్షి – పానుగంటి

వీరేశలింగంతో మధురవాణి – పురాణం సుబ్రమణ్య శర్మ

విశ్వవిఖ్యాత నాటకకర్త ఇబ్సన్ – వెంకటేశ్వర రెడ్డి


వార్షిక చందా రూ.40/-


Printed, Published and Edited by Shri ALAPATI RAVINDRANATH for and at Kala Jyothi Process Pvt. Ltd., 1-1-60/5, Iftekar Mansion Lane, R.T.C. X Roads, Musheerabad, Hyd-20. Ph. 64220, 64337.

**Editorial NEST**

B-15, Journalist Colony, Jubilee Hills, Hyderabad-500 034. Ph. 247717

With Sonia Gandhi's refusal to contest the Amethi by-election, may Congressmen now expect the party to be run more democratically. Nevertheless, a majority within the party still believes that the curtain has not yet been drawn on the dynasty drama.

★ ★ ★

Indeed, says a Congressman, it is just as well that she decided to abstain from contesting at this juncture. He contends, "The coterie - consisting of men who have no mass base or record of party work, such as M.L. Fotedar, Lalit Suri, R.K. Dhawan and others - has been effectively snubbed. Soniaji has demonstrated that she is capable of taking her own decisions and doesn't need to depend on these spurious advisers. She has also sent out a singal that the PM, P.V. Narasimha Rao, doing a commendable job and should be left in peace."

★ ★ ★

Manoranjan Bhakta, a five-term MP from Andaman and Nicobar: "To win an election now, securing a ticket alone will not be enough. The candidate will have to have worked in the constituency. It will do the party a lot of good."

★ ★ ★

A close associate of the family endorses this assessment of Priyanka. "She has inherited this calmness and nerves of steel from her grandmother, Indira Gandhi, who she was very close to. She has developed these qualities further while helping in her late father's election campaigns."

# ON RECORD

Nothing Succeeds like succession. The idea of dynastic succession is deeply embedded in the Indian psyche, writes Khushwant Singh

★ ★ ★

Dynastic succession is deeply embedded in the Indian psyche. A village headman's son becomes the headman when his father dies. The progeny of senior politicians, ministers and chief ministers stake their claims to succeed their fathers as if it were their birthright. Members of the aristocracy are more acceptable to the people as MLAs or MPs than are upstarts.

★ ★ ★

In fact, Narasimha Rao now appears to be getting due recognition rather belatedly. Buta Singh narrates an incident which happened during the by-election to the Banera constituency in Rajasthan, in 1978. "There was a fear that Indiraji would be arrested, and so she handed over a slip of paper to me which I, who was then Congress general secretary, was to read if she were to be put behind bars. Since that eventuality did not occur, I never opened the envelope. Some years later, she asked me to read it. Do you know what was written? It said: if I am arrested, you will request Narasimha Rao to take over as Congress president," Adds A.G. Kulkarni: "One wrong move would have put him in trouble. He has handled the situation masterfully. He reminds me more and more of Rajaji."

# సాహిత్య భవితవ్యం

సాహితీ
చైత్రరథం నుండి

డా॥ జి.వి. కృష్ణరావు

న సంసారస్యనిర్వాణా త్కించి దస్తి విశేషణం ।
న నిర్వాణస్య సంసారా త్కించిదస్తి విశేషణమ్
నిర్వాణస్య యా కోటిః కోటిః సంస్మరణస్య చ ।
న తయో రంతరం కించి త్సుసూక్ష్మమపి విద్యతే ॥

– మూల మాధ్యమిక కారికలు

''సుకవితా యద్యస్తి రాజ్యేన కిమ్'', అని భర్తృహరి కాబోలు అన్నాడు. ఈ వాక్యం కొన్ని సంవత్సరాల క్రిందట విడ్డూరంగా కనిపించింది. ''ప్రజాస్వామిక రాజ్యాలలో వ్యక్తులకు రాజ్యాలు లభించవు. కాని, మంత్రిపదవులు, శాసనసభాసభ్యత్వాలు, రాయబారుల పదవులు, ఇంకా ఇతర పదవులు కోరుకోవచ్చును; లభించనూవచ్చు. కాని అవి అక్కరలేదు. కవిత్వం ఒకటి ఉంటే చాలు ననుకోవడ మేమిటి? అది ఆలోచించి అంటున్న మాటేనా''? అని నాడు అనిపించింది. ఏ కొలదిమంది మాత్రమో తక్క తక్కిన సమాజమంతా నేడు ఇలాగే భావిస్తున్నది.

ఇంతకూ కవిత్వానికిగాని, ఇతర లలితకళలకుగాని ఇంత ఉత్తమస్థానం ఇవ్వవచ్చునా? ఇవ్వవచ్చునంటే ఎందుకు ఇవ్వాలి? ''చాలుం జాలు గవిత్వముల్ నుడువుచో సత్యంబు సాధింతురా?'' అని మరొక కవి ప్రశ్నిస్తున్నాడు. ఈ వాక్యం భర్తృహరి తాత్పర్యాన్ని అనుగమిస్తున్నదా? ఖండిస్తున్నదా?

కవిత్వమంటే ఏమో చెప్పుకొనక యీ ప్రశ్నలకు సరియైన సమాధానం పొందలేము. మరి కవితా నిర్వచనానికి ప్రయత్నించట మంటే మహాకూపంలో పడటమే. అత్యంత ప్రాచీనకాలం నుంచి నేటివరకూ ఎందరో మనీషులు కవిత్వాన్ని ఎన్నోవిధాల నిర్వచిస్తూ వచ్చారు. అవి సంవాదకమై అందరికీ ఆమోదనీయమైన నిర్వచనం కనిపించటంలేదు. ఒకవేళ అలాంటిది ఉన్నదేమో తెలియదు. కాని కవిత్వం విన్నప్పుడు గుర్తించవచ్చు ననుకుంటాను.

'ఇంతకూ కవిత్వాన్ని గుర్తించే మార్గాలేమిటి? అంతరాత్మ ఏమైనా చెబుతుందా? ఏమని చెబుతుంది? ఆ రహస్యం కొంచెం మాకుగూడ చెప్పండి', అని అనవచ్చును. ఎవరు ఎలా వెక్కిరించినా ఏది కవిత్వమో ఏది కాదో చెప్పవలసింది హృదయమే. అయితే ఎవరి హృదయం చెప్పాలి? నా హృదయమా, మీ హృదయమా, సమాజహృదయమా?

నా హృదయం మీకు గాని, మీ హృదయం నాకుగాని, సమాజహృదయం మనకుగాని చెప్పలేదు. ఎవరి హృదయం వారికే చెబుతుంది. తన హృదయం తనకు ప్రమాణం కాని, అన్యహృదయం కాదు. పరప్రత్యయనేయబుద్ధులు పొందేది శాస్త్రార్థమైతే కావచ్చును గాని, కావ్యానుభూతి మాత్రం కాదు.

సరే, కవిత్వవిషయంలో హృదయం ఏమి చెబుతుంది? శబ్దపూర్వకమైన రచన విన్నప్పుడుగాని, చదివినప్పుడుగాని, సమాధ్యవస్థ ఏర్పడాలి. ఆ సమాధ్యవస్థ కల్పించిన రచన కవిత్వ

మౌతుంది. కల్పించదో, కవిత్వం కాదు. ఇప్పుడు సమాధ్యవస్థ నిర్వచిస్తేనే కాని, తాత్పర్యం భోధపడదు.

గ్రహణము, గ్రాహ్యము, గ్రహీత అన్న భేదాలు పోయి గ్రహణం మాత్రం మిగిలి ఉన్నస్థితిని సమాధి అంటారు. ఇలా అనగానే ఏదో మాటల గారడీ ప్రారంభమైనట్లు కనిపిస్తుంది. దృష్టాంతం చెప్పుకొంటే ఈ చిక్కు తొలగుతుంది.

''ఒకసారి ద్రోణుడు తన శిష్యుల అస్త్రవిద్యాకౌశలం తేల్చుకొనగోరి పిట్టబొమ్మను చెట్టుకొమ్మకు గట్టి ధర్మరాజాదులను బిలిచి - 'మీరు ఆ పిట్టపై గురిపెట్టుకొని సిద్ధంగా ఉండండి. నేను చెప్పినప్పుడు కొట్టండి,' అని హెచ్చరించాడట. అంత అందరూ విండ్లెక్కుపెట్టుకొని సిద్ధంగా ఉన్నారట. అప్పుడు ద్రోణుడు ధర్మరాజును సంబోధించి ''పిట్టతల కనబడుతున్నదా?'' అని ప్రశ్నించాడట. 'ఆఁకనిపిస్తున్నదండీ,' - 'మరి నేనో' - 'ఆఁ'. - 'మరి నీతమ్ములు?' - 'ఆఁ.' వెంటనే ఆచార్యుడు అర్జునుని సంబోధించి - 'పిట్టతల కనబడుతున్నదా?' అని అడిగాడట. అతడు 'అవు'నన్నాడట. 'మరి నేనో' అని ప్రశ్నించగా 'లే'దని ఆ శిష్యుడు చెప్పాడట. అర్జునునకు అప్పుడు ఏర్పడినదానిని సమాధ్యవస్థ అంటారు.

ఇలాంటి సమాధ్యవస్థ కల్పిస్తున్నదానిని కవిత్వమని చెప్పుకోవచ్చును. అంటే పాఠకుడు బాహ్యప్రపంచం మరచిపోయి రచనలో నిమగ్నుడు కావాలి. ఇలా అన్నప్పుడు ఒక ప్రశ్న అంకురించవచ్చును. లెక్కలు చేసుకొనే విద్యార్థి శాస్త్రవిషయం గాఢంగా ఆలోచించే శాస్త్రకారుడు, పనిలో నిమగ్నుడైన శ్రామికుడు బాహ్యప్రపంచాన్ని మరచిపోతున్నారు. వారికి ఆ స్థితిని కల్పిస్తున్నవి కూడ కవిత్వమవుతవా?

కావు - అవి బాహ్య ప్రపంచాన్ని మాత్రమే మరపిస్తున్నవి. కాని, సమస్య ఒకటున్నది; నేను ఉన్నాను, చేస్తున్నాను, అన్నవాటిని మరపించటం లేదు. గ్రహణ, గ్రాహ్య గ్రహీతృభేదం ఉంటున్నది.

కొన్ని సందర్భాలలో 'నేను' అన్న జ్ఞానం లోపించవచ్చును. తన్ను తాను మరచిపోయి ఒక విషయాన్ని గూర్చి ఆలోచించవచ్చును. అప్పుడుగూడ గ్రహణము, గ్రాహ్యము అన్నవి రెండూ ఉంటున్నవి. కవిత్వమని చెప్పబడే రచన చదువుతున్నప్పుడు పాఠకుడు తన్ను తాను మరచిపోతాడు. ఆ స్థితిలో తన సంగతి స్ఫురించదు. ఆరోగ్యవంతునకు శ్వాసప్రశ్వాసాలు గమనంలో ఉంటవా? కావ్యపఠనంలో గూడ అంతే. కావ్యార్థం మాత్రమే పాఠకుని మనోముకురంలో భాసిస్తుంది. అలా భాసిస్తున్నప్పుడు పాణినీయ ధ్వన్యాలోకాదులు పాటింపబడుతున్నవని కాని, ఉల్లంఘింపబడుతున్న వని కాని, కాళిదాసాదులు అనుకరింపబడుతున్నారని కాని తోచదు. గుణదోషాలు గూడ ప్రత్యక్షంగా కనిపించవు. అది జి.పి. బాడిలో అచ్చయిందా, ఇ.బి. బాడిలో అచ్చయిందా, పాయింట్ టైపులో అచ్చయిందా అన్న విషయం స్ఫురించదు. ఇలాంటివే కావ్యానుభవానపకర్షకాలైన గుణదోషాలు.

ఆ భాసించే అర్థము ఏమిటి? అది ప్రత్యక్షాదిప్రమాణ సిద్ధమైన జ్ఞానం కాదు. రజ్జుసర్ప భ్రాంతి వంటి భ్రాంతి కాదు. ఒక్కొక్కప్పుడు ఇదా, అదా అన్న సంశయం కలుగుతుంది. సాహిత్యానుభూతి అలాంటి సంశయప్రతీతి కాదు. స్వప్నంలో గజతురగాదులను చూస్తాము. కావ్యంలో భావింపబడుతున్న అర్థం అలాంటిది కాదు. కనుకనే ప్రాచీనులు కావ్యమందు

ఆస్వాదింపబడే అర్థం లౌకిక పదార్థవ్యతిరిక్త మనీ, అది అనుకార, ప్రతిబింబ, ఆలేఖ్య, సాదృశ్య, ఆరోప అధ్యవసాయ, ఉత్ప్రేక్ష, స్వప్న, మాయా, ఇంద్రజాలాది విలక్షణమనీ, పాఠకునకు కలుగుతున్న అనుభవం సమ్యక్‌జ్ఞాన, భ్రాంతి సంశయ అనవధారణ, అనధ్యవసాయ, విజ్ఞానభిన్న వృత్తాంతాస్వాదనరూప సంవేదన మనీ అన్నారు..

ఇలాంటి అనుభవమే కాక రామాయణం భారతం, షేక్స్‌పియర్ నాటకాల వంటి రచనలు మరికొంత విశేషానుభవం కలిగిస్తున్నవి. వానిని పూర్తిగా చదివేటప్పటికి పాఠకుడు ఆయా పాత్రలందు తన్మయీభావస్థానీయావస్థ పొందటమే కాక విషయరహితమైన స్థితి పొందుతున్నారు. ఆ స్థితి ఆర్యనాగర్జునుడు పేర్కొన్నట్లు **చతుష్కోటి (సదసదుభయాను భయాంతాలు) వినిర్ముక్తం.** అందు ఏ దృష్టి ఉండదు. అదే నిర్వాణం. అట్టి స్థితి కేవలం కరుణం వల్లనో శాంతం వల్లనో మాత్రమే ప్రాప్యమేమో ననిపిస్తున్నది. కనుకనే, కరుణం ఒక్కటే రసమని భవభూతి, శాంతమే మహారస మని అభినవగుప్తుడు పేర్కొన్నారు. వీరిరువుర కంటె అత్యంతప్రాచీనుడైన నాగార్జునుడు కావ్యతత్త్వాన్ని ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గానీ ప్రస్తావించకపోయినా సర్వోపశమాన్ని ఉపదేశించటంవల్ల అతని మతంలో శాంతమే రసరాట్టని చెప్పుకోవచ్చును. కావ్యంవల్ల పొందబడుతున్న ఈ స్థితి సుషుప్తి, అపస్మారం, మదిరాపానవైవశ్యం మున్నైనవాటి కంటె ఎలా విశిష్టమని అనిపించవచ్చును. సుషుప్త్యాద్యవస్థలలో పంచేంద్రియవ్యాపారం ప్రవర్తిల్లదు. కావ్యాస్వాదనకాలంలో జ్ఞానేంద్రియాలు జాగరూకాలై ఉంటవి. చక్షురక్షర సంయోగాదులు సాగుతుంటవి. అనౌచిత్యం, అసంభావ్యత పొడకట్టగానే మనసు ఎదురు తిరిగి బాహ్యజగత్తులోకి వచ్చిపడుతుంది. కనుక కావ్యానుభూతికి, సుషుప్త్యాదులకూ పోలిక లేదు.

ఇంతకూ ఇలాంటి కావ్యానుభవం దేనికి? కూడు పెడుతుందా? గుడ్డ ఇస్తుందా? జాతిని వీర్యవంతం చేస్తుందా?

**కావ్యానుభూతి అలౌకికం:** ఇలాంటి అనుభవం శాస్త్రాల వల్లగాని, ఇక్షురసాస్వాదన వంటి భౌతిక భోగాలవల్లగాని లభించదు. ఈ అనుభవం అనన్యం. శాస్త్రాదులు అసంవృతిని (infinity) ఆమోదిస్తవి కాని, ఆ అసంవృతిస్వరూపం అవి బోధపరచలేవు. కావ్యం అలాకాక పాఠకుణ్ణి మూర్తప్రపంచం నుంచి అమూర్త ప్రపంచానికీ, ఆ అమూర్తప్రపంచం నుంచి అసంవృతికీ చేరవేస్తుంది. అలా చేరవేయబడుతున్నప్పుడు పాఠకుడు పొందే ఆనందం ఇష్టార్థప్రాప్తివల్ల కలుగదు. విమానంలో ఎక్కి తిరిగితే రాదు. చంద్రమండలంలో మొదటిసారిగా అడుగు మోపినా పొడమదు. సహృదయుడు పొందే ఆ అనుభవం అనుభవైకవేద్యం.

భోజ్యపదార్థాలకు ఉప్పు రుచి కల్పిస్తున్నట్లే మానవజీవితానికి లలితకళలే అర్థం, విలువ కల్పిస్తున్నవి. కసాయివృత్తి యందు సాధారణంగా మనకు జుగుప్స కలుగుతుంది. ఆ కసాయివృత్తి పాటించిన ధర్మవ్యాధునికి లోకపూజ్యత సంప్రాప్తించింది. వ్యాసభారతి లేకపోతే అది సాధ్యపడేదా? అలాగే దొంగలను, దొంగతనాన్ని మనం క్షమించము. డాస్టవస్కీ 'ఆనెస్ట్‌థీఫ్' అన్న కథ వ్రాసి ఆ పశ్యతోహరునికి మనచేత అశ్రుతర్పణం విడిపించాడు. లేడీ మాక్బెత్ అన్న కథతో మరొక రష్యన్ రచయిత దారుణబంధకి పై మన కరుణాదృష్టి కురిపించాడు. మనదేశంలో సామాన్యప్రజానీకానికున్న విలువలన్నీ భారత రామాయణాలవల్ల కలిగినవే. శాస్త్రం వస్తువుల ప్రయోజనం నిర్ణయిస్తే, కవిత్వాది లలితకళలు వాటికి విలువలను కల్పించి వ్యవస్థీకరిస్తున్నవి.

కావ్యం పాఠకునకు తన్మయీభావం కలిగిస్తున్నది. కనుక అది అతని సంకుచిత దృష్టిని పటాపంచలు చేసి మనోవైశద్యంకల్పించి పశుత్వం దగ్గరనుంచి పశుపతిత్వం దాక సానుభూతితో గ్రహింపజేస్తున్నది.

తన మూల సిద్ధాంతాలకు విరుద్ధాలైనప్పుడు ప్రియురాలి ఉపదేశాలనైనా పాఠకుడు ప్రియతర వచనాలతో తప్పుకొనిపోవచ్చును. కాని కావ్యమందట్లు గాదు. కావ్యార్థమే హృదయమైపోతుంది. నాగార్జునుని పరిభాషలో చెప్పవలసివస్తే సంసారానికి మూలభూతమైన దృష్టి సమూలం నశించకపోయినా శిథిలమవుతుంది. ఈ ప్రమాదం గుర్తించి ప్లేటో తన **దృష్టి కనుగుణంగా వ్రాయని కవులను ఆదర్శ రాజ్యంనుంచి బహిష్కరిస్తానన్నాడు.** మన అదృష్టం బాగుండి అతనికి ఆ అధికారం సంక్రమించలేదు. **నియంతృక రాజ్యాధినేతలు, లలిత కళలకున్న యీ శక్తిని గుర్తించి వాటిని అనుశాసిస్తున్నారు. దీనివలన లలిత కళా ఖండాలు లోపించి వాటి ఆభాసాలు మాత్రమే అచటి ప్రజలకు లభిస్తున్నవి.**

పురుషార్థాల పార్యంతికఫలం ఆనందమే కదా! ఆ ఆనందాన్ని సాహిత్యం అప్పటికప్పుడే సహృదయునకు అందిస్తున్నదని అభినవగుప్తుని ఆభాషణం. అలాకాదు, కావ్యం ఉపదేశమే ఇవ్వాలనటమంటే అమృతం అక్కరలేదు మకరందమే కావాలని కోరటమే కదా.

ఈ సందర్భంలో మమ్మటుడు జ్ఞప్తికి రాకమానడు.

''కావ్యం యశస్సేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యఃపరనిర్వృతయే కాంతాసమ్మి తతయోపదేశ యుజే''

అని ఆయన అన్నాడు. కీర్తి, అర్థసిద్ధి, వ్యవహారజ్ఞానము, అమంగళపరిహరణము కవిత్వప్రయోజనాలని అందలి అభిమానం కొలదీ ఆయన పేర్కొన్నాడు. కాని వాస్తవానికి ఇవి నైకాంతికాలు. కవులకు మార్గాలు చూపిన మహాకవులు నామరూపాలు లేకుండ నశించినట్లు చరిత్రనుబట్టి అనుమానించవలసి వస్తున్నది. హోమరు భిక్షాటనం చేసి జీవించినట్లు ప్లేటో చెపుతున్నాడు. వ్యవహారజ్ఞానం, శివేతరక్షతి శాస్త్రాలవల్లనూ సిద్ధిస్తవి. కనుక ఆయన పేర్కొన్న ప్రయోజనాలలో అసందిగ్ధమైనది 'సద్యఃపరనిర్వృతి' ఒక్కటే.

మరొకవిశేషం: ఏ శాస్త్రానికైనా, ఏ విద్యకైనా మూలం భావన. ఈ భావనను వర్థిల్లజేసేవి స్వప్నాలు. కవిత్వాది లలితకళలు మాత్రమే. ఇంతకూ కవిత్వాది లలితకళలవల్ల అలౌకిక అసంవృత్యనుభవం, జీవితార్థవత్త, దృష్టిశైథిల్యం, సహానుభవం, సద్యఃపరనిర్వృతి, భావుకత లభిస్తవి.

ఇంతవరకూ సిద్ధాంతాన్ని బట్టి నిష్పన్నమైన కావ్యస్వరూపం చెప్పుకున్నాము. కాని సిద్ధాంతానికీ, ఆచరణకూ తేడా ఎప్పుడూ ఉంటుంది. త్రిభుజంలోని మూడు కోణాల మొత్తం 180 డిగ్రీలు ఉండాలి. కాని, కొలిచి చూచినప్పుడు కొంత వ్యత్యాసం కనిపించటం విద్యార్థుల కనుభవసిద్ధమే. అలాగే కవిత్వవిషయంలో గూడ.

మనస్సు లక్క వంటిది. లక్కకు ఘనత్వము, శైథిల్యం, ద్రవత్వము అని మూడు అవస్థలున్నవి. ఘనత్వావస్థలో లక్క ఏ ముద్రనూ స్వీకరించదు. శైథిల్యావస్థలో వేసిన ముద్రను స్వీకరిస్తుంది. కాని, గట్టి ఒరపిడి కలిగితే ఆ ముద్ర నిలువదు. ద్రవత్వావస్థలో మరొక ద్రవ్యకణం అందులోపడి ఘనీభవించినప్పుడు ఆ కణం రాపిడికి రాలక అందే నిలిచిపోతుంది.

మనస్సునకు గూడ ఈ అవస్థలు చెప్పుకోవచ్చును. కొన్ని రచనలను, కబుర్లు విన్నట్లు వింటాము. శబ్దాలంకార ప్రధానమైన పద్యకవిత్వం, ఆమూలాగ్రం చదివించటం ఒక్కటే విశేషంగా గలిగిన కథలు, నవలలు, నాటకాలు ఈకోవలో చేరుతవి. కొన్ని రచనలు చదువుతున్నప్పుడు మనశ్శైథిల్యం కలుగుతుంది. ఈ స్థితిలో బాహ్యప్రపంచం మరచిపోతాము. కాని తన్మయీభావం కలుగదు. అహంతకు ద్రుతి ఉండదు. వర్ణక కవిత, తెలుగు ప్రబంధాలు (తన్మయీభావం కలిగించే ఘట్టాలు వినా), షా నాటకాలు, పాఠకుల వ్యక్తిత్వాలను మరపింపక చదివించే కథలు, నవలలు, నాటకాలు, ఈ కోవకు చెందుతవి. ఈమాట కొందరికి కోపకారణం కావచ్చును. కాని ఎవరి అనుభవాన్ని వారు పరిశీలించుకొని పఠనసమయంలో అహంత లయించినదో, లేదో, గుర్తుకు తెచ్చుకోవాలి. తన్మయులై వర్ణనీయార్థంలో కరిగిపోయామనుకుంటే ఈపైని చెప్పినది అయథార్థమే.

ఇంక మూడవజాతి రచనలు సమాధ్యవస్థను కల్పించి, అహంతను లయింపజేసి, తమ తమ పాత్రలలోనో, సన్నివేశాలలోనో, వర్ణనీయార్థాలలోనో దాదాపు మిళితం చేసివేస్తవి. ఈ స్థితిలో మనస్సు పూర్తిగా కరిగిపోయిన లక్కవలె రచనాప్రతిపాద్యాలైన అర్థాలన్నింటినీ తనలో లీనం చేసుకొంటుంది. ఇలా లీనమైపోయిన అర్థాలు ఆమరణం మనసులో నిలిచిపోతవి. ఉత్తరకాలంలో తిరిగి ద్రవత్వం పొందినప్పుడు గూడ వెనుకటివాటిని కోల్పోక క్రొత్తవాటిని గ్రహిస్తుంది. ప్రాతవాటితో క్రొత్తవాటిని చేర్చుకొని, పరిపుష్టి పొందుతుంది. ఈ స్థితిని కల్పించే రచనలకు లక్ష్యాలుగా కాళిదాసుని కావ్యాలు, సంస్కృతనాటకాలు, టాల్‌స్టాయ్, డాస్టవిస్కీ, చెకొవ్, టాగూరుల ఉత్తమ కథలు, వేలూరి శివరామశాస్త్రిగారి 'డిప్రెషన్ చెంబు', ఇబ్సన్, యు.జి. ఓనిల్. సింజ్, ఓకేసీల రూపకాలు పేర్కొనవచ్చును.

ఇక నాల్గవ జాతి రచనలు సబీజ సమాధ్యవస్థ కల్పించి క్రమక్రమంగా నిర్బీజ సమాధ్యవస్థకు కొనిపోతవి. ఈ రచనలు పాఠకునకు తన్మయీభావం కలిగించి కట్టకడపట విషయరహితమైన సమాధ్యవస్థ కల్పిస్తవి. సంస్కృతంలో భారత, భాగవత, రామాయణాలు, తెలుగులో భారతం, ఇంగ్లీషులో షేక్స్పియర్ విషాదాంతనాటకాలు, ముఖ్యంగా హేంలెట్, కాఫ్కా వ్రాసిన ట్రయల్, కాజిల్ అన్న రచనలు ఈకోవకు చెందుతవి. ఈజాతి రచనలు ఉత్తమోత్తమాలు.

ఈ విభాగం సామాజికుల హృదయస్పందనంపై ఆధారపడుతున్నది. మరి యీ హృదయాలు, మనస్సులు ఒకే స్థాయిలో ఉండవు. కొందరి మనస్సులు సుశ్లథాలు, సుద్రవాలు; మరికొందరివి యీషచ్ఛ్రథాలు, ఈ షద్ద్రవాలు; వేరొక కొందరివి దుశ్శ్లథాలు, దుర్ద్రవాలు. దీనికితోడు ఆగంతుకాలైన ఆధివ్యాధులు, కఠోరదృష్టులు, విప్లవాలు స్వాభావిక మానసిక స్వాస్థ్యం చెరచి కావ్యార్థాలను యథాతథం గ్రహించనీయవు; ఈ చిక్కులన్నీ పరిహరించటం కోసమే -

''యేషాం కావ్యానుశీలనాభ్యాసవశా ద్విశదీభూతే మనోముకురే వర్ణనీయ తన్మయీ భావయోగ్యతా తే సహృదయ సంవాదభాజః సహృదయాః''

అని అభినవగుప్తుడు నిర్వచించాడు. ఈ నిరుక్తిలోని కావ్యశబ్దాన్ని కొందరు సంస్కృతకావ్యానికి పరిమితం చేయాలంటారు. వీరు ''గుణాఃప్రమాణం న దిశాం విభాగః'', అన్న సూక్తిని విస్మరించి సంవృతిని వరిస్తున్నారు. కనుక అభినవగుప్తుని నిర్వచనం యథాతథం గ్రాహ్యం.

ఈ సందర్భంలో మరొక అంశం సంస్మరణీయం. మానవుని మనస్సు కొంతవరకు అతని వయస్సుమీద ఆధారపడుతున్నది. బాల్యంలో వీరాద్భుతాలు రుచించినంతగా శృంగారాదులు రుచించవు. యౌవనంలో శృంగారాదులు మరులు కొలిపినంతగా అద్భుతాదులు మరులు కొలుపవు. కౌమారంలో కరుణాదులు నచ్చినంతగా ఇతరాలు నచ్చవు. వార్ధకంలో శాంతాదులు హత్తినట్లు శృంగారాదులు హత్తవు.

ఇంతవరకూ పేర్కొన్న అంశాలను గమనించినప్పుడు రచనలలోని ఉత్తమోత్తమాది భేదాలను అసందిగ్ధంగా **సర్వజన సమాదరణీయంగా నిర్ణయించడం దుష్కరమని బోధపడక** మానదు. వ్యవస్థాభిలాషియైన సహృదయుడు రచనలలోని తారతమ్యాలను నిర్ణయించుకొనేటప్పుడు తన వయస్సును, అభిమతాలను స్మరించి, వాటికి విపరీతాలై ఇంతకు పూర్వం అవస్థలలో కలుగుతున్నవాటిని బట్టి ఆయా కోవలకు చెందిన కృతులుగా పరిగణించవలసి ఉంటుంది. వయస్సు మున్నగువానికి అనుగుణాలైన రచనల విషయంలో పాఠకుడు తన నిర్ణయాన్ని ప్రామాణికంగా భావించుకొనకపోవటం మేలు. దీనివలన ప్రమాదానికి తావుండదు.

విశిష్ట అనుభవనిష్పాదకమైన సాహిత్యప్రపంచానికీ, లౌకిక ప్రపంచానికీ సంబంధం ఏమిటి? లౌకిక ప్రపంచవాసియైన కవి అలౌకికానుభవ ప్రతిపాదకమైన సాహిత్యసంసారానికి ఎలా ప్రజాపతి అవుతున్నాడు?

సాహిత్యం శబ్దరూపి. శబ్దాలు, అర్థాలు లౌకికాలు. వీటి గుణదోషాలూ లౌకికాలు, రసదోషాలు కూడ లౌకికాలే. కనుక సాహిత్యంగూడ లౌకికం కావాలి. ఇలా అన్నప్పుడు కొన్ని సందేహాలు కలుగకమానవు. కవిత్వంలో ఱెక్కల గుర్రాలు, చల్లని నిప్పులు, పగటి వెన్నెలలు మున్నైనవి ఉంటవి. లోకంలో కనిపించే కార్యకారణభావం కావ్యలోకంలో కనిపించదు. లోకంలోని వస్తువులు సుఖమో, దుఃఖమో, మోహమో కలిగిస్తుంటే, కావ్యంలోని అర్థాలు ఆనందంమాత్రమే కలిగిస్తున్నవి. కనుక సాహిత్యం లౌకికమెలా అవుతుంది?

స్వప్నంలో ఈ విశేషాలు కనిపిస్తున్నవి. అయితే ఎల్ల స్వప్నాలు ఆనందప్రదాలు కావు. కాని క్వాచిత్కంగానైనా ఆనందప్రదస్వప్నాలు కలుగకపోవడం లేదు. ఇలాంటి స్వప్నం కూడ అలౌకికం కావాలి. కాని స్వప్నం కూడ లౌకికమే. సాపేక్షాలు, లేదా హేతు ప్రత్యయసంజాతాలన్నీ లౌకికాలే. జాగ్రదవస్థలో ప్రాప్తించిన అర్థాలే సంస్కారరూపాన ప్రాజ్ఞునిలో (unconscious) నిలిచి ఉండి నిద్రితుని తీరని కోరికలచే ప్రేరితాలై తైజసుని (Preconscious) శాసనాన్ని బట్టి వ్యత్యయం పొంది స్వప్నంలో గోచరిస్తున్నవి. అంతేకాని, అభావంనుంచి ఉత్పన్నం కావటం లేదు. కనుకనే యోగదర్శనం స్వప్నాన్ని భావితస్మర్తవ్యంగా పరిగణిస్తున్నది.

కనుక స్వప్నం వలెనే కావ్యమూ లౌకికమే. లౌకికమైన కావ్యం అలౌకికమైన అనుభూతిని ఎలా కలిగిస్తున్నది? ఈ ప్రశ్న కార్యకారణభావం వలెనే అత్యంతక్లిష్టం. వివాదాస్పదం. బీజం వలన అంకురసిద్ధి అనుభవప్రసిద్ధం. అలాగే కావ్యపఠనం వలని అలౌకికానుభవం కూడ.

**అయితే, కావ్యావిర్భావానికీ, స్వప్నోద్భవానికీ కొంత సాదృశ్యం కనిపిస్తున్నది.** అదూరవర్తి అయిన (స్వప్నానికి క్రిందటి పడటివేళ గాని, మూడు నాలుగు రోజులలోపల గాని జరిగిన) జాగ్రదవస్థాంతర సన్నివేశం అవలంబనంగా గొని స్వాపి అనవాప్త కామం ప్రాజ్ఞ

విలీనసంస్కారాలలో తనకు అనుకూలమైనవాటిని మేలుకొలిపి వైశ్వానరునకు (conscious)అవిరుద్ధమైన చతుర్విధాభినయం పట్టించి తైజసుని సమక్షంలో నాటక మాడిస్తుంది. ఈ నాటకానికి తీరని కోరిక కవీ, సూత్రధారుడూ అవుతున్నది. కోరికకు ఇష్టమైన సంస్కారాలు నటులు. ప్రాజ్ఞతైజసులు సామాజికులు. ఈ నాటక ప్రయోగంతో సంతృప్తిపొందుతున్నది[1] ప్రాజ్ఞతై జసులు మాత్రమే. ప్రాజ్ఞునకు దీనితో సంబంధం లేదని మాండూక్యం చెబుతున్నది. ఫ్రాయిడ్ ఉన్నదంటాడు. ప్రాజ్ఞునకు సంబంధం ఉన్నదా లేదా అన్న విషయం మనకు ముఖ్యం కాదు. వైశ్వానరునకు మాత్రం ఇందు కర్తృత్వం కాని, భోక్తృత్వం కాని లేదు. ఇది అటు మాండూక్యానికీ ఇటు ఫ్రాయిడ్ కు సమ్మతమే. ఈ హేతువు వలన మందవేదనాలైన స్వప్నాలు వైశ్వానరుని తీవ్రతరవేదనాలైనప్పుడు అతడు మేల్కొంటున్నాడు. వైశ్వానరునకు గుర్తున్న స్వప్నాలు అర్థరహితంగా విచిత్రంగా కనుపిస్తవి. సంగ్రహంగా చెప్పాలంటే స్వప్నాలు ప్రాయికంగా తీవ్రతమ వేదనాలు కావు.

పైగా జాగ్రదవస్థాబాధితాలు అవుతున్నవి. వాటిలో సాధారణీకృతి ఉండదు. స్వాపి కోరుకొన్నప్పుడు కోరుకొన్న తీరున కోరుకొన్న స్వప్నాలు పొందలేడు. అంటే స్వప్నాలు స్వాపి ఇచ్ఛానువర్తులు కావు. వాటిని అతడు శాసించలేడు. అతడు వలదనుకొన్నా స్వప్నాలు రావచ్చు.

ఇక కావ్యావిర్భూతి - జీవితంలో విన్న విశేషం కాని, కన్న విశేషంకాని రచయితను ఆకర్షిస్తుంది. ఒక్కొక్కప్పుడు అది అతనిని కలవరపెట్టవచ్చును. అలాంటి విశేషాన్ని రచయిత విడువక మననం చేస్తాడు. ఆ మననంతో ఒక విధమైన దృష్టి, భావతీవ్రత రచయితలో బయలుదేరుతుంది. దృష్టి ప్రబలమై విస్పష్టమైనకొలది ప్రాజ్ఞభూమిలో భావనలు మోసులెత్తుతవి. ఇలా బయలుదేరుతున్న భావనాంకురాలను వైశ్వానరగత ఔచిత్యానౌచిత్య జ్ఞానం, గుణదోష వివేచనాశక్తి పరిశీలిస్తూ అనర్హాలను సమయించి తక్కినవానికి బలం సమకూరుస్తుంది. దీనితో భావతీవ్రత అధికమవుతుంది. అంటే తాపక శక్తి పెరుగుతుంది. తపనం అతిశయించినకొలది జంతుసదృశమైన మనస్సు క్రమంగా కాఠిన్యం కోల్పోయి శిథిలమై ద్రవించిపోతుంది. ఈ క్రమంలోనే అహంత శిథిలమై ద్రవించగా వర్ణనీయార్థం విస్పష్టతరమై చిత్రీకృతిపొందుతుంది. అంటే మథిత పయోధినుంచి లోకోత్తరవస్తువు లుద్భవించి దేవదానవులను అద్భుతానందాలలో ముంచినట్లు మథితప్రాజ్ఞ సముద్భూత వర్ణనీయార్థాలు లోకోత్తరాలై భాసిస్తూ ప్రాజ్ఞా, తై జస, వైశ్వానరులను ఆనందపరవశులను చేస్తవి. సంగీత, లయ, తాళవృత్త వశంగతుడైన నటుడు మౌళిస్థకుంభ పరిరక్షణలో ప్రాలుమాల నట్లు రచయిత ఆ స్థితిలో రచనాక్రియను మానడు. తనకు కలుగుతున్న అనుభవాన్ని అతడు వ్రాస్తాడు. అయితే రచయిత ఎప్పుడు వ్రాస్తాడు? అనుభవం కలిగిన తరువాత దానిని గ్రంథస్థం చేస్తాడా? కాక రచనకు ఉపక్రమించిన తరువాత ఆ అనుభవమే రచనను నడుపుకొని పోతుందా?

ఈ ప్రశ్నలకు ఇదమిద్ధమని సమాధానం చెప్పలేము. ఇవి రచయిత స్వభావం మీద, రచనమీద ఆధారపడుతవి. ధారణ కలిగిన రచయిత తన కృతి చిన్నదైనప్పుడు ముందు

1. జాగరితస్థానో బహిష్ప్రజ్ఞ...స్థూలభుగ్వైశ్వానరః స్వప్నస్థానోంతఃప్రజ్ఞ ప్రవివిక్త భుక్తై జసః-యత్ర సుప్తోన కంచన కామం కామయతే న కంచన స్వప్న పశ్యతితత్ సుషుప్తం సుషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞానఘన ఏవానందమయో హ్యానందభుక్ చేతోముఖః ప్రాజ్ఞ- మాండుక్యం : 3-5 మంత్రాలు

ఆ అనుభవం పొంది ఉత్తరకాలంలో దానిని గ్రంథస్థం కావించవచ్చును. లేదా, కృతిపరిమాణంతో నిమిత్తం లేక అనుభవం పొందుతూ రచన సాగించవచ్చును. కాక మనస్సులో జరుగవలసిన వ్యాపార మంతా కాగితం మీదనే సాగించవచ్చును.

రచయిత కావిస్తున్నయీ సృష్టికీ, స్వాపి పొందుతున్న స్వప్నానికీ కొన్ని సాధర్మ్యాలు, మరికొన్ని వైధర్మ్యాలు ఉన్నవి. కావ్యార్థాలు స్వప్నార్థాలు జాగ్రదవస్థాంతరం అర్థాలమీద ఆధారపడుతున్నవి. జాగ్రదవస్థ, లోకమూ లేక కవిత్వమూ లేదు, స్వప్నమూలేదు. ఈ రెండింటియందునూ బాహ్యజగత్తు విస్మృతమౌతున్నది. కావ్య స్వప్నార్థాలు రెండూ విచిత్రాలు, లౌకిక ధర్మాతిక్రామకాలు, ప్రమాతకు పారవశ్యకారణాలు. ఈ రెంటి ఆవిర్భావితికీ మూలం ప్రాజ్ఞుడే. ఒకసారి పొందిన కలను యథాతథంగా స్వాపి వేరొకసారి పొందలేడు. అలాగే రచయిత ఒకసారి సృష్టించిన అనవధారితకృతిని వేరొకసారి యథాతథంగా సృష్టించలేడు. కాకున్న ఆ తాత్పర్యంతో వేరొక కృతిని సృష్టించవచ్చును.

ఇక వైధర్మ్యాలు - స్వాపి తన తీరని కోరికకు దాసుడై కలలు కంటున్నాడు. కవి నిజద్రవణీయ దృష్టి ప్రచోదితుడై రచన సాగిస్తున్నాడు. స్వాపికి కల అనివార్యం. అందలి వేదనలూ అనివార్యాలే. కృతిసముద్భూతి అట్టిది కాదు. **రచయితకు ఇష్టం లేనప్పుడు రచనను నిలిపివేస్తాడు. రచన పూర్తిగా అతని సంకల్పవికల్పాల మీదనే ఆధారపడుతున్నది.** కనుకనే-

'అపారే కావ్యసంసారే కవిరేవ ప్రజాపతిః యథాస్మై రోచతే విశ్వం తథేదం పరివర్తతే' అని ప్రాచీనులు పేర్కొన్నారు. స్వప్నం నైయష్టికం, దురవబోధం, మార్మికం, జాగ్రదవస్థాబాధితం. స్వప్నం కుంభగత నశ్వరదీపమైతే, కావ్యం స్నేహస్నిగ్ధవర్తులను వెలిగించే బాహ్యరత్నదీపం.

కవి శ్రుతదృష్టార్థ ప్రబుద్ధుడై ద్రవణీయ నవ్య నవ్యదృష్టితో సమాధ్యవస్థ పొంది కృతి నిర్మిస్తున్నాడు. కావ్యార్థం ప్రాజ్ఞునిలో నుండి బయలుదేరి తైజస, వైశ్వానరగత సంస్కార పరిష్కృతమై పరిపూర్ణరూపం పొందుతున్నది. కవి తన రచనలోని వైశ్వానరగత సంస్కార పరిష్కృతాంశం మాత్రమే వివరించగలడు. గాని ప్రాజ్ఞసముద్భూతాంశం వివరించలేడు. ఛందోవ్యాకరణాలంకారాది శాస్త్రాలు గూడ ఇక్కడ తమ అశక్తతను అంగీకరించక తప్పదు. 'రాజన్ భోజనం దేహి', అన్న నీరసవాక్యాన్ని ఏ శాస్త్రం కవిత్వంగా మారుస్తుంది? ఒక్క కవిహృదయం మాత్రమే ఆపని చేయగలదు. అయితే కవులందరూ ఒకే తీరున దానిని కవిత్వంగా మార్చలేరు. కవితీకృతి భిన్నత్వం పొందుతుంది.

ఇక లోకానికీ, కవికీ, ఉన్న సంబంధం పరిశీలనార్హం. లోకానికి ఆద్యంతాలున్నట్లు గోచరించదు. విశ్వం యొక్క గమ్యంకాని విశ్వగత విషయసంఖ్యా ప్రయోజనాలు కాని బోధపడవు. ఈ విషయాన్ని విజ్ఞానశాస్త్రాలన్నీ ముక్తకంఠంతో ఘోషిస్తున్నవి. తత్త్వశాస్త్రాలలోని కొన్ని మతాలు దీనిని అంగీకరించక పోవచ్చును. అయితే ఇవి నాగార్జునుడు, శంకరుడు, కాంటు మున్నైనవారి ప్రశ్నలకు సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది. ఏది ఎలాఉన్నా ఆకాశాన ఎన్ని నక్షత్రాలున్నవో, ఎందుకున్నవో ఎవరు చెబుతారు? అగ్నికి ఔష్ణ్యం, జలానికి శైత్యం. పృథివికి గంధవత్వం, **శిఖలకు ఊర్ధ్వప్రసారణం దేనికి అంటే సమాధానం దొరకదు.** ఆ యా గుణకర్మాలు వానికి స్వాభావికాలని సరిపెట్టుకోవాలి. ఇలాంటి లోకం కార్యకారణబద్ధమై విభిన్న ప్రవృత్తులకు హేతువవుతున్నది. సాహిత్యసంసారం

అపారమే కాని ఏకకావ్య ప్రతిపాదిత ప్రపంచం అదిమధ్యాంత సహితం - అందలి సన్నివేశాలు, పాత్రలు, పరిమితాలు, స్వప్రయోజనాలు, లౌకికనియతి, కార్యకారణభావం కావ్యంలో ఉల్లంఘితాలవుతాయి. నదీ ప్రవాహంలో తామర లుంటవి. అగ్నులు చందనశీతలా లవుతవి. శిలలు ద్రవిస్తాయి. చెట్లు అశ్రుపాతం కావిస్తాయి. సహృదయులు విభిన్నప్రవత్తు లయినా కావ్యం నియతంగా ఆనందం కలిగిస్తున్నది.

లోకానికి, సాహిత్యానికి, ఇన్ని వ్యత్యాసాలున్నా లోకం కావ్యానికి మూల మౌతున్నది. సూర్యకిరణం స్ఫటిక విశ్లేషితమై వర్ణసప్తకాన్ని ప్రసవిస్తున్నది గదా. ఇక కవికీ లోకానికీ ఉన్న సంబంధం - లోకానుభవ సంపత్తివల్ల కవికి రాగాది రంజిత ద్రవణీయదృష్టి ఏర్పడుతున్నది. శ్రుత, దృష్ట లౌకికార్థంవల్ల యీ దృష్టి ప్రబుద్ధమై కవికి సమాధ్యవస్థ కల్పిస్తున్నది. ఈ యవస్థలో అతని దృష్టి ప్రాజ్ఞ నిలీన లౌకికానుభూతులకు ఆత్మానుగుణ దేశ, కాల, పాత్రాదికముతోబాటు ఆదిమధ్యాంతాలు కల్పించి కవిచే వాటిని ఆస్వాదింపజేస్తూ కృతిని రచింపజేస్తుంది. ఇలా శబ్దనిబద్ధమైన కృతి లౌకికం. ఆస్వాదనలో మాత్రమే ఇది ప్రాచీనులు పేర్కొన్నట్లు అలౌకికం[2]

అనుభవసంపన్నుడైనా కవి ద్రవణీయ దృష్టివిరహితుడై సమాధ్యవస్థ పొందక కావ్యం నిర్మించలేడు. ఇందులో ఏది లోపించినా కావ్యత్వం లోపించక తప్పదు. పరినిష్ఠిత సమచిత్తులు లోకాన్ని ఆనందమయంగా దర్శించి పరవశులు కావచ్చును. కాని, అలాంటివారు కావ్యనిర్మాతలు కాలేరు. గాఢదృష్టికవులు కర్మణ్యులు అవుతారే కాని, తన్మయీభావం పొందలేరు. తన్మయీభావయోగ్యత లేకపోవటంవల్ల వీరు కృతి నిర్మించినా అది శుష్కకాష్ఠం అవుతుంది కాని కావ్యం కాదు. కావ్యాస్వాదనకు దృష్టి అక్కరలేదు. కాని తన్మయీ భావయోగ్యత మాత్రం అవసరం.

ఆధి వ్యాధిపీడితులు, **క్షుత్పిపాసార్థితులు** అయినవారు యోగానికి వలెనే కావ్యనిర్మాణాస్వాదనలకు అనర్హులు. అశక్తులు. ఈ పరిశీలనను బట్టి సాహిత్యభవితవ్యాన్ని గూర్చి ఏమి చెప్పుకోవాలి?

కావ్యావిర్భూతికి సమాహిత ద్రవణీయదృష్టి ఆవశ్యకం. కావ్యాస్వాదనకు పాఠకునియందు తన్మయీభావయోగ్యతాస్తిత్వం ముఖ్యం. ప్రకృతస్థితిగతులు వీటికి ఎంతవరకు పోషకంగా ఉన్నాయి?

1914 నుండి ఇంతవరకూ వాటిల్లిన ప్రపంచ యుద్ధద్వితయంవల్ల ప్రపంచ మేధావుల విశ్వాసాలు, ఆదర్శాలు, లక్ష్యాలు బదాబదలై అనవస్థితి పొందాయి. ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి పూర్వం రచయితలకు సోషలిజంలోనో, కమ్యూనిజంలోనో, పరిష్కృత ప్రజాస్వామ్యంలోనో విశ్వాసం ఉండేది. ఆణ్వాయుధాలు వచ్చినవెనుక ఆ విశ్వాసం సడలిపోయింది. **సాయుధసంఘర్షణ పరిహరించగలిగిన విశ్వకల్యాణప్రద లక్ష్యం కోసం రచయితలు అన్వేషణ సాగిస్తున్నారు.** ఇంతవరకూ వారికి ఒక విస్పష్టదృష్టి ఏర్పడలేదు. విస్పష్టత లేనప్పుడు రచన ఎలా వెలువడుతుంది? వెలువడినా అందులో జీవం ఎలా ఉంటుంది?

వెనుకబడిన దేశాలకు ఈ చిక్కు లేకపోవచ్చును. అచటి రచయితలకు సోషలిజంలోనో, కమ్యూనిజంలోనో, ప్రాచీనజాతీయ వ్యవస్థా సముద్ధరణంలోనో వ్యవస్థితదృష్టి ఉండవచ్చును. నిజానికి అలాగే ఉన్నది. అయితే ఆ దృష్టి ఆ ప్రాంతీయులకు నచ్చవచ్చునేమో

2. ''కావ్యార్థనిష్ఠా రత్యాద్యాః స్థాయినః సంతి లౌకికాః
తద్బోధువిషాస్వపరే తత్సమా అప్యలౌకికాః॥'' — భక్తిరసాయనం : తృ 3.4

కాని, అది విశ్వజనీనం కానొల్లదు. కనుక అట్టి రచనలు విశ్వజనాదృతి పొందజాలవు. నిజానికి ఆ కృతులు ఆ యా దేశపు ఎల్లలు దాటి అవతలికి పోవు. దీనినిబట్టి అగ్రగామి దేశాలలోగాని, వెనుకబడిన దేశాలలోగాని ఉత్తమ కృతులు వెలువడటానికి బొత్తిగా అవకాశాలు లేవని భావించరాదు. సత్కావ్యావిర్భూతికి అవకాశాలు తక్కువని చెప్పటమే ప్రకృత తాత్పర్యం.

ఇక రెండవ అంశం.....కావ్యత్వం ఆస్వాదనతో గాని నిరూఢం కాదు. నేటి ప్రజలకు భౌతికభోగాలలో ఉన్న ఆసక్తి మరి దేనిలోనూ లేదు. ప్రభుత్వాలు గూడ తమ ప్రజలు సగటున తలఒకటికి వాడుకొనగలుగుతున్న విద్యుచ్ఛక్తి, వస్త్రాలు, ఆహారపదార్థాలు, మందులు, కార్లు, నివేశనప్రదేశాలు, రేడియోలు మున్నుగా గల వస్తువుల పరిమాణాలనుబట్టి తాము సాధించిన అభ్యుదయాన్ని నిర్ణయిస్తున్నవి. బాధావిమోచన మేదైనా సేవ్యమేనని, పరమౌషధమనీ రోగి భావిస్తున్నట్లే అధికారమో, ఐశ్వర్యమో, తత్సాధనమో అనుగ్రహించేదే దైనా అభిలషణీయమని ఈనాడు సామాన్యప్రజానీక మంతా భావిస్తున్నది. ఇప్పటి జీవిత వ్యవస్థకూడ ఐశ్వర్య, అధికారరూప సద్యఃఫల మివ్వని కర్మను పూర్తిగా త్రోసివేస్తున్నది. కావ్యంవల్లగాని, తక్కిన లలితకళాఖండాలవల్ల గానీ లోకోత్తరానుభూతి కలుగుతున్నదే కాని లౌకికమైన సద్యఃఫలం కలగడం లేదు. కనుక భౌతికభోగలాలసమైన ప్రజానీకం కావ్యాస్వాద నకు దూర మౌతున్నది.

భౌతికభోగాలు పరమార్థాలైనప్పుడు తృష్ణ పెచ్చరిల్లక తప్పదు. దానివలన వ్యగ్రత, సంశయం, ఆందోళన, భీతి కలుగుతున్నవి. వీటివల్ల మైత్రి, కరుణ లోపిస్తున్నవి. ఈ లోపంవల్ల పాఠకులు కావ్యపఠనకాలంలో పొందవలసిన సమాధ్యవస్థ పొందలేకపోతున్నారు. ఈ దుఃస్థితికి రాజకీయ పక్షాభినివేశాలు అపూర్వదోహదం కల్పిస్తున్నవి. వివిధదేశాలలో కమ్యూనిస్టుపార్టీలు అవతరించినతరువాత తమ, సాంఘిక, సాంస్కృతిక రంగాలు స్వాతంత్ర్యం కోల్పోయాయి. తమ పక్షాలను బలపరచుకోవటానికి కమ్యూనిస్టు పార్టీలు, విజ్ఞానశాస్త్రాల తత్త్వంనుంచి లలితకళల తత్త్వం దాకా నిర్వచిస్తూ తదనుగుణంగా ఉన్నవే యోగ్యాలనీ, విరుద్ధాలన్నీ అభ్యుదయనిరోధకాలనీ ప్రచారం ప్రారంభించాయి. ఆ పక్షాలను చూచి తక్కిన రాజకీయపక్షాలు గూడ తమతమ ఆశయాలకు అనుగుణమైన దురభిమానాలు రేకెత్తిస్తున్నవి. దీని మూలాన ప్రజలలో సహనం, తన్మయీభావయోగ్యత క్షీణిస్తున్నవి. ప్రాచీనులు జరన్మీమాంసకాదులను సభాంతరస్తంభ కుడ్యసదృశు లనీ, రసాస్వాదనకు అయోగ్యులనీ అన్నారు. ఇవాళ అలాంటివారు రాజకీయపక్ష దురాశపరులంటే అతిశయోక్తి కాదేమో.

రాజకీయపక్షాలకు నేడు రాజ్యంకూడ తోడవుతున్నది. అంతర్గత శాంతి, న్యాయసంరక్ష ణమూ, విదేశదండయాత్రాప్రమాద నిరోధమూ మాత్రమే తన కర్తవ్యమని 19వ శతాబ్దాంతం వరకూ భావిస్తూ వచ్చిన రాజ్యం 20వ శతాబ్ది ప్రథమపాద అంతిమభాగం నుంచి వివిధరంగా లలో విశేషాధికారాలను స్వాయత్తం చేసుకొని విశ్వరూపప్రదర్శనం ప్రారంభించింది. అమెరికా (యు.ఎస్.ఎ.) వంటి రాజ్యం కూడ సాంస్కృతిక రంగంలో ప్రవేశించి తన విధానానికి సమ్మతాలైన కృతులనే ఇతరదేశాలలో ప్రచారం చేస్తున్నది. ఇక కమ్యూనిస్టు రాజ్యాలు నిర్వహిస్తున్న పాత్ర చెప్పనక్కరలేదు. ఆదేశాలలో ప్రభుత్వానికి వంతపాడే కృతులే ప్రచురణ భాగ్యం పొందుతున్నవి. ఎదురు తిరిగిన రచయితలు కారాగారాలకు వెళ్ళక తప్పటంలేదు. భావస్వాతంత్ర్యం లేనిచోట ఉత్తమ కృతులు ఎలా వెలువడుతవి? విప్లవానికి పూర్వం తన

సాహిత్యంతో ప్రపంచాన్ని ఉర్రూతలూచిన రష్యా ఆ విప్లవానంతరం చెప్పుకోదగిన కృతులను ఉత్పాదించలేకపోయింది.

ప్రజాస్వామిక రాజ్యమైన భారతదేశంలో గూడ ప్రభుత్వం రాష్ట్రస్థాయిలోను, అఖిల భారతస్థాయిలోను అకాడమీలను నియమించి అధికారాన్ని ప్రస్ఫుటం చేస్తున్నది. కొన్ని రాష్ట్రాలు పాఠ్యగ్రంథాలను గూడ తామే ప్రకటిస్తూ ప్రాథమికవిద్య నుంచి ఉన్నతవిద్యవరకూ గల చదువుసంధ్యలను గుప్పిట బిగించుకొన్నవి. విశ్వవిద్యాలయాలు కూడ మరెంతోకాలం స్వతంత్రంగా ఉండవు. అయితే కమ్యూనిస్టు రాజ్యాలలో ఉన్న కఠిన శాసనాలు ఇతవరకూ లేకపోవటం ఒక్కటే అభినంద్యం. ఇక మన అకాడమీలచే సమాదృతి పొందుతున్న కావ్యాల విశిష్టత ఎవరికి వారే ఊహించుకోవచ్చును. ముంజేతి కంకణం ఉండగా అద్దం దేనికి?

ఇంతకుముందు పేర్కొన్నవాటికంటె బ్రబలమైన విశేషం మరొకటి ఉన్నది. **ఉత్తమకృతుల ఆవిర్భావానికి సమాజంలో కొంత నిలకడ అవసరం.** సాంకేతిక విద్యావిజృంభణంతో మున్నెన్నడూ ఊహించనంత త్వరితంగా ఏ ఒక దేశమందో కాక, ప్రపంచమంతటా విపరీత పరిణామాలు వస్తున్నవి. వెనుకటి సామాజిక వ్యవస్థలన్నీ బదాబదలయ్యాయి. నిన్నటి స్థితిగతులు నేడు లేవు. నేడున్నవి రేపుండవు ఈ పరిణామం అంతకూ తీవ్రతరం, శీఘ్రతరం అవుతున్నది. భౌతిక సుఖలాలసుడైన మానవుడు, ఈ విపరీత త్వరిత పరిణామాలకు స్వాగతం చెబుతాడే కాని శ్రేయోదాయకాలు కావని నిరోధం కల్పించగలడా? మనదేశం శాంతిని కాంక్షించి, సైనిక వ్యయం తగ్గించుకొని తాను కోరుకొన్న మార్గాన జీవించటానికి యత్నించింది.

కాని చైనా తన సైన్యాలను పంపి దురాక్రమణ జరిపింది. దీనితో ఆత్మరక్షణకోసం మనదేశం సైన్యాన్ని పెంచుకోవలసి వచ్చింది. అత్యయిక స్థితిని ప్రకటించి చైనా అనుసరించిన మార్గాలే అనుసరించి యుద్ధసన్నద్ధం కావలసివస్తున్నది. స్వాతంత్ర్యం కాపాడుకోదలచిన దేశాలకు సాంకేతిక విద్యాబలిష్ఠ రాజ్యాలప్రమాదం నుంచి రక్షించుకోవాలంటే ఆ సాంకేతిక విద్యాభివృద్ధికంటె గత్యంతరం ఉన్నదా? ఏది ఎలా ఉన్నా ప్రపంచవ్యాప్తంగా విపరీతపరిణామం మహాప్రవాహం వలె వచ్చి పడుతున్నప్పుడు ఏకైకంగా వ్యక్తులుగాని, రాజ్యాంగం గాని దానిని నిరోధించటం-అసంభవంగా కనిపిస్తున్నది.

స్థితిగతులు ఇంత త్వరితంగా మారుతున్నప్పుడు రచయితకు గాని, పాఠకునకు గాని విస్పష్టదృష్టి, విలువలు ఉండటానికి వీలున్నదా? ఈ ఇరుపక్షాలు విభ్రాంతాలై ప్రతిదీ తాత్కాలికమని భావించవా? ఇంతమాత్రాన లలితకళాసృష్టి మొదలంట స్తంభించిపోతుందని చెప్పలేము. చెప్పరాదు. కాని జీవితం నిలకడ లేక **త్వరితగతిని మారుతున్నప్పుడు తదనుగుణమైన మార్పులే సాహిత్యంలోను తక్కిన లలితకళలలోను వస్తవి.** సమాధ్యవస్థాపాదకాలైన కృతులకు అవకాశం తక్కువ. తదాస్వాదనశక్తి గూడ సన్నగిలక తప్పదు. వెనుకటిలోవలె నవ్యకృతులు ఇక మీదట నాలుగు కాలాలపాటు· నిలవటం అసంభవంగా కనుపిస్తున్నవి. ఇంతకు మున్ను సమాదృతాలైన కృతులనే అయినట్లు , కానట్లు - విశ్వవిద్యాలయాలు ఆదరించవచ్చును. క్రొత్తగా వెలువడే రచనలు స్వల్పకాలం నిలిచి ఆమీద విస్మృతిపథంలో లీనమైపోతవి. ఈ రచనల యందలి వస్తుశిల్పాలుగూడ పత్రికావార్తలవలె ఉద్వేజకాలుగా ఉంటవి. అంటే పత్రికారచనమే (Journalism) సాహిత్యంగా చెలామణి అవుతుంది. ఈ లక్షణాలు ఇప్పుడే కొంతవరకు గోచరిస్తున్నవి.

# మనదేశంలో మార్క్సిజం ఏమయ్యేట్టు?

సంచారి

మార్క్సిజం బ్రహ్మపదార్థం వంటిదని, అజేయమని నమ్మే భారత కమ్యూనిస్టులు న్నారు. కమ్యూనిజం తుడిచి పెట్టుకపోయిందని భావిస్తున్న వారూ లేకపోలేదు. ఈ రెండింటి మధ్యలో వాస్తవం ఉంది.

భారతదేశంలో ప్రస్తుతం కొందరు మార్క్సిస్టులు మధనపడుతూ చర్చకు ఉపక్ర మించారు. రష్యాలో జరుగుతున్న పరిణామాల్ని అవగాహన చేసుకోడానికి పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టు ఫోరం కొంత కృషిచేస్తున్నది. సి.పి.ఎం, సి.పి.ఐ. పార్టీలు తమ అభిప్రాయాల్ని వెల్లడించిన అనంతరం యీ ప్రయత్నం ఆరంభమైంది. ఇన్నాళ్లుగా ఇన్నేళ్ళుగా కమ్యూనిస్టు పార్టీలు ఒక విధమైన అంచనాకు ఆలోచనకు అలవాటుపడి, ఆ గానుగెద్దు ఆలోచననుండి బయటపడలేక పోతున్నట్లు మార్క్సిస్టు ఫోరం తలపోసింది. మార్క్సిజం శాస్త్రీయమైతే, తప్పొప్పులు బేరీజు వేసుకోవాలి గదా. ఆ పని చేయలేక పోతున్నారని మార్క్సిస్టు ఫోరం ఆవేదన పడింది.

గతి తార్కిక భౌతికవాదం, చారిత్రక పదార్థవాదం మధ్య కొట్టుమిట్టాడిన మార్క్సిజాన్ని నిశితంగా పరిశీలిస్తే మార్క్సిజం చైతన్యవంతమైన తత్వంగా ఫోరం అనుకుంటున్నది. అంటే కాలానుగుణంగా జరిగే మార్పులకు సరిపడా, మార్క్సిజం కూడా మారడమే చైతన్య లక్షణం. ఆ పని చేయకపోగా, వేదాలవలె మార్క్సిజం కూడా అపౌరుషేయ స్థితికి తీసుకెళ్ళి, తాకడానికి వీల్లేదన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీలు కృశ్చేవ్ మొదలెట్టిన మార్పును హర్షించలేకపో యాయి. గొర్బచేవ్ సంస్కరణ వారికి గొంతులో పచ్చి వెలక్కాయ అయింది. సోవియట్ యూనియన్‌లోనే మార్క్స్, ఏంగెల్స్ భావాల్ని ఎప్పటికప్పుడు అంచనా వేయకుండా మొండి వైఖరి అవలంభిస్తే, ఇక భారతదేశంలో స్వదేశీ కమ్యూనిస్టుల నుండి అలాంటి ఆలోచన ఎలా వస్తుందని ఫోరం బాధపడింది.

మారుతున్న ప్రపంచంతోపాటు, మార్క్సిస్టు విమర్శకు గురైన పెట్టుబడిదారీ విధానం రూపాంతరాలు దాల్చింది. ఆ పని మార్క్సిజం కూడా చేస్తే యూరోప్, రష్యాలలో కమ్యూనిస్టు పాలన మరో తీరులో వుండేదని మార్క్సిస్టు ఫోరం అంటున్నది.

అదనపు విలువ వలన కమ్యూనిస్టు పాలనలో ప్రజల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు తగ్గి, సమానత్వానికి దారితీయాలి గదా. కాని ఇందుకు భిన్నంగా రష్యాలో వ్యత్యాసాల

అఖాతం పెరిగింది. ఉత్పత్తి కుంటుపడింది. పంపిణీరంగం అస్తవ్యస్థ మైంది. ప్రజలకు కమ్యూనిజంపట్ల జుగుప్స పెరిగింది. అలాంటప్పుడు గోర్బచెవ్ తలపెట్టిన సంస్కరణ, స్వేచ్ఛ ఆహ్వానించక మార్గాంతరం ఏమిటి? గోర్బచేవ్ పుణ్యమా అని సంఘర్షణ వాతావరణం సన్నగిల్లి శాంతికి దోహదం చేసింది.

ఒక వైపున గోర్బచెవ్ సోవియట్ యూనియన్ పునరుద్ధరణలో నిమగ్నమై వుంటే, పాత వాసనలు పోగొట్టుకోలేని కమ్యూనిస్టులు అధికారులు కుట్రబూని, దారుణంగా విఫలమయ్యారు, ప్రజా వ్యతిరేకులయ్యారు.

సోవియట్ యూనియన్‌లో కమ్యూనిస్టు నాయకుల ఆస్తుల వ్యాపకం, విదేశీ బాంకులలో వీలైనంత డబ్బు దాచుకోవడం యింకా వారు చేసిన దారుణాలు చూసి, మార్క్సిస్టు ఫోరం విభ్రాంతిని వ్యక్తం చేసింది. కమ్యూనిస్టు పార్టీలు నిమ్మకు నీరెత్తినట్లు నటించాయి. సోవియట్ యూనియన్ పెద్దన్న వలె ఇతర కమ్యూనిస్టు పార్టీలపై కర్ర పెత్తనం చేయరాదని వాదించినా, పెడచెవిన బెట్టారు. వ్యతిరేకుల్ని మట్టు బెట్టడాన్ని సర్వసాధారణంగా స్వీకరించారు. కమ్యూనిజాన్ని బలవంతాన తూర్పు యూరోప్ దేశాలపై అంటగడితే, పరిణామాలు విపరీతంగా మారాయి.

సోవియట్ యూనియన్‌లో స్టాలిన్ కాలం నుండీ ఎవరి యిష్టమొచ్చిన ప్రాంతాన్ని వారు పెంపొందించి, మిగిలిన వాటిపై సీత కన్ను వేశారు. వాటి ఫలితంగా వివిధ జాతుల సమానాభివృద్ధి జరగకపోగా, నేడు విడిపోయి ఎవరి కుంపటి వారే పెట్టుకుంటా మంటున్నారు. స్టాలిన్ స్వరాష్ట్రమైన జార్జియా మొదలు, స్టాలిన్ ఆక్రమించిన బాల్టిక్ రాష్ట్రాలవరకూ యిదే పరిస్థితి. ముస్లింలు, యూదులు, రష్యన్ల సమైక్యత సిద్ధాంతంలోనే తప్ప, కమ్యూనిజంలో ఆచరణకు రాలేదు.

ఇంతకూ సోషలిజం అనే పదాన్ని సోవియట్ యూనియన్‌లో వాడనంత మాత్రాన సోషలిజం పోయినట్లా? ఇంకా చేవ చావలేదని మార్క్సిస్టు ఫోరం అంటున్నది. తాత్కాలికంగా వెనుకంజ వేసినా సోషలిస్టు శక్తులన్నీ సమైక్యం కావాలని వారు నినదిస్తున్నారు.

మనదేశంలో కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోనూ, బయటా చాలా వున్నవి. అవన్నీ కలసే అవకాశం కనుచూపు మేర కనిపించడంలేదు. కలిస్తే బాగుండునని మార్క్సిస్టు ఫోరం అనుకుంటున్నది.

# సనాతనాధునాతన నాగరకతలు

My learned friend అని ప్రతిపక్షునిగూర్చి మీరు పలికిన దొంగమాటలు, సంతోషపూర్వకముగా నెగఁబెట్టిన యావినిగూర్చి I regret my inability to help you అని మీరు పలికిన మాయాలాపములు, ముక్కు మొగమెఱుఁగని వానిని జూచినప్పుడైన మీ రుప్పొంగిన ట్లగపడి హస్తచాలన మొనర్చి I am so very happy to see you అని మీరు వచించిన కపట వాక్యములు, పొడుము పట్టిచ్చినవారికైన మీరు పదేపదే చేయుబొల్లి బొల్లినైచ్యపు Thank youలు మీరెంత సత్యవాదులో లోకమునకు వెల్లడి చేయుచుండుట లేదా? పోనిండు. మర్యాదకొఱకు –సంఘగౌరవముకొఱకు–వైఖరీప్రశస్తతకొఱకు–ఆభిజాత్యలక్షణ ప్రకటనము కొఱకు వచన రచనాభిరుచికొఱకు యథేష్టముగా నసత్యకథన సందేహ గంధరహితముగా నిన్ని యనృతము లాడుచున్నారు కాఁబోలు! అసత్య మీకాలమున నన్వయమర్యాదయైనది. కుటిలవాక్యము Good manner అయినది. అనృత మాలాపమార్దవమైనది. ఛీ! ఆర్యులగౌరవ మంతలోనికి జాఱిపోయినది. కత్తి కంఠము మీఁదఁ బడనున్నప్పుడైన నసత్యచ్ఛాయనైనఁ ద్రొక్కని యార్యుఁడు పొడుము పట్టుకై యద్దమైన యసత్యము లాడుచున్నాఁడు. పరదేశీయపాలనమువలన మనము సంపాదించుకొనిన సౌభాగ్య మేది? ఇందుల కంద ఱొక్కసారి కలిసి యొక్క పెట్టున నేడ్చుటకంటెఁ జేసికొనఁదగిన ప్రాయశ్చిత్త మేదియు లేదు. ఇట్టి యసత్యములఁగూర్చి కూడ మిమ్ము నేను నిందింపను. ఇంతకంటె భయంకరములగువానిని గూర్చియే యోచింతము.

పూర్వమున–నెంతయో పూర్వమున నైనఁగాదు–రెండు వందల సంవత్సరముల క్రిందట మనవారు ఋణములు తీసికొనినప్పుడు స్టాంపులుండెనా? రెజిస్ట్రేషను లుండెనా? స్వాధీనాస్వాధీనపు తనఖా లుండెనా? తాకట్టు లుండెనా? అణాబిళ్లలైన నుండెనా? సంతకము లుండెనా? సాక్షివ్రాళ్లుండెనా? కాగితము లుండెనా? తాటాకుపాయలైన దఱచుగ నుపయోగింపఁబడి యుండెనా? ఏమియు లేవు. సమస్త వస్తు ప్రధానమైనదియు, శాశ్వతమైనదియు, స్వయంజ్యోతి యైనదియు, సర్వేశ్వర స్వరూపమైనదియు నైన సత్యమున్నది. అట్టి సత్యము మన పూర్వుల కుండుటచేతనే యీ సామగ్రీసహస్రమం తయు నక్కఱలేక పోయినది. గర్భాధానపుగదిలోఁ గావలసిన మగతన మున్నవరునకుఁ దనువుపైఁ జందనచర్చ యేల? మీసాలకు వృశ్చిక పుచ్ఛపుటొడుపు లేల? కత్తిరింపుతలపై సవ్యభాగసీమంత వైభోగ మేల? English Gymnasticsలోఁ బ్రజ్ఞను వెల్లడించు బంగారుమంగళసూత్రములు మెడలో నేల? ఇవి నిష్ప్రయోజనములు. నిరుపయోగములు. నిరర్థకములు. నిస్సారములు. మనపూర్వులు సత్యబల లీలాకలాపులు కావుననే వారికిఁ బత్రాదిసాధనము లక్కఱలేకపోయెను. వారికాకాశమే పత్రము. నోటి మాటయే చేవ్రాలు. సూర్యచంద్రులే సాక్షులు. సత్యమే స్టాంపు. ఇప్పుడో–మఱియిప్పుడో–పూర్వులకంటె నత్యంతనాగరకులమగు మనచే నార్యావర్త మంతయుఁ బ్రకాశించుచున్న యిప్పుడో –పత్రము వ్రాసినది మొదలు ఋణ మెట్లెగఁబెట్టవచ్చునా యను చింత తప్ప మఱియేమైన నున్నదా? అణాబిళ్లమీఁద సంతకమైనది మొదలు స్టేటుమెంటిచ్చుట యెటులా యను

మహాలోచనము తక్క మఱియేమైన నున్నదా? ఇట్టి సంధ్యావస్థలో పూర్వపక్ష రాద్ధాంతమధ్య డోలాందోళ నావస్థలో మహాబుద్ధిశాలురు, న్యాయశాస్త్రశాసనపారీణులు, పంది పట్టపుటేనుఁగ యని, పట్టపుటేనుఁగ పంది యని వాదించు మహామాయాకలాలీలాకలితజగన్మోహినీకరణవాణీవిశారదులు నిరంకుశు లగు కొందఱు న్యాయవాదులు మనకుఁ దోడుపడి మన కనుకూలములగు సాధనములు మార్గములు చెప్పకుండినయెడల మన ముత్తమర్ణులనోట బెడ్డఁగొట్ట గలిగియుందుమా? ఋణము లెగఁబెట్టఁ గలిగియుందుమా? బ్రదికియున్న సాక్షులు పరమపదించినట్లు వ్యాహతనిదర్శనములు తేఁ గలిగియుందుమా? దండధరలోకమున దారుణాగ్ని కుండములఁ దపించు సాక్షులను సమనుమీఁదఁ బిలిపించి సాక్ష్యములు మన కనుకూలముగా నిప్పింపఁగలమా? న్యాయవాదులముందు మన ప్రయోజకత్వము లెంత? మన ప్రతిభ లెంత? మన యుక్తులెంత? కనుకట్లులెంత? ప్రబలకోపోదయమున నరహంత కావలసివచ్చిన నేరగాఁడు నిశ్చలపశ్చాత్తాపమునఁ దన నేరము నొప్పుకొనుటకు సిద్ధపడినను–బరమదయాళుఁడైన యొక్కొక్క న్యాయవాది యాతని నట్లొప్పు కొననీయఁడే! ఆహా! అమృత స్వరూపుఁడు! కరుణాసముద్రుఁడు! దీనజనబాంధవుడు! భూతదయా సంపూర్ణుఁడు! ఇహలోకదైవము! అట్టి న్యాయవాదియే న్యాయవాది యగుఁగాక! ఆతఁడే సర్వదా సమస్త లక్ష్మీసమన్వితుఁడై తేజరిల్లుఁ గాక! ఓ! పెట్టినకోర్టులు పెట్టుచునే యున్నారు. చేసిన శాసనములు చేయుచునే యున్నారు. వచ్చిన వ్యాజ్యెములు వచ్చుచునే యున్నవి. కాలాంబర కవచధారులగు న్యాయవాదులు కోర్టులలోఁ జేరినవారు చేరుచునే యున్నారు. సాక్షులు బోనులలోఁజేయించిన ప్రమాణములు మొదటిసారి రెండవసారి మూడవసారికూడఁ జేయుచునే యున్నారు. అప్రతిహతముగా ననర్గళముగా నపరిమితస్ఫూర్తితో–నాభీలవేగముతో –ననంతముఖములతో–ననృత మాకాశమునంతయు నావరించు చున్నది. మన పురాణపురుషులవలె కక్కఱలేదు. మనకుఁ బదితరముల వెనుకటివారైన స్వర్గమునుండి నిశ్శరీరాత్మలతో మన న్యాయస్థానములలో జరుగుచున్న చర్యను గాంచినయెడల ''వీరు మన కడుపునఁబుట్టిన నిర్భాగ్యులే? మన మెన్న డెఱుఁగని ప్రమాణములు చేయుచున్నారే! అంతకంటె ఘోరములగు ననృతము లాడుచున్నారే! హరహరా! వీరిమొగములు చూడ మనసుగతులూడు'' నని కనులుమూసికొని చెప్పరానంత యేవ వారు పడునట్లు మనలో నూటికిఁ దొంబదుగురు ప్రవర్తించు చున్నారనుట కేమైన సందేహమా? ఇంకను మన నాగరకతయే యధికమని యభిప్రాయపడుచుంటిరా? అసందర్భ ప్రలాపమే, అనృతవాదనమే, మాయాప్రవీణతయే, సమయోచిత ప్రవర్తనమే, అన్యాయశీలమే నాగరకతయైనప్పుడు మనలో రూపాయకుఁ బదునాలుగణాలవలె కట్టి వారే. కావున మనమే పూర్వులకంటె నాగరకాధికులము. కాని యిప్పుడు సత్యమును Barbaric virtuesలో మాత్రమే నిలిపి Enlightened virtuesలో నుండి తీసివైచితిరా? తీసివైచినది మీరేనా? మీరు కారుగదా! మిమ్ము బుట్టించిన బ్రహ్మయైన దేశకాలాబాధ్యమైన సత్యము నట్లు తీయఁదరమా? నాగరకత లేకున్నను జాతియైన నుండును: గాని మగవానిలో సత్యమును మగువలోఁ బాతివ్రత్యమును దీసివైచిన యెడల నింక జాతి యెక్కడిది? జాతియే లేనప్పుడు నాగరకత దేనికి? కావున వెఱ్ఱివెఱ్ఱి యాధిక్యములు మీఁదఁ బడవైచికొనకుఁడు.

నాయనలారా! ఒక్క సత్యగుణమును గూర్చియే చెప్పితిని, నిర్భయత్వాదిగుణములు మనపూర్వుల కనేకము లున్నవని చెప్పితిని. అవి యన్నియు నిట్లు విస్తరించి యవి మన కున్నవేమో నిశ్చయించుటకు నా కవకాశములేదు. నాకిచ్చిన మితి కొలఁది. విషయము విపులము. కావున సంక్షేపముగా ముందుఁ జెప్పవలసినది చెప్పెదను.

నాగరకతావిషయ మేదో యయినది, మన యుపన్యాసకర్త మఱియొక్కమాట సెలవిచ్చిరి. ''ఇప్పటి జాతీయత, జాతీయ సమస్యలు మన పూర్వపువారు కలఁగనియుండలేదు,'' ఇది మహావాక్యరత్నము–పరమ సిద్ధాంత కోటీరమణి –ఆగమమంత్ర శేఖరము–ఎట్లు? జాతీయత–జాతీయసమస్యలునా? సెబాస్! జాతీయతయా? జాతియంతయు అనగా జాతిలోని జనులందఱు నన్యోన్యసోదరభావము కలిగి, దేశభక్తిచే దేశాభివృద్ధికరములగు మహాకార్యము లాచరించుట కనువైన మనశక్తి సంపన్నతయే కాదా జాతీయతలోని ప్రధానతత్త్వము! అన్యోన్యప్రేమ పూర్వకములగు దేశభక్తియే కాదా జాతీయతకుఁ బ్రధానమైనది? ఆర్యభాషాపాండిత్యమునకు ''అ ఆ'' లెట్టివో సర్వమంత్రముల కోంకార మెట్టిదో జాతీయతకు దేశభక్తి యట్టిది. దేశమే దైవముగా నెచ్చట నారాధింపఁబడునో యచ్చట దేశభక్తి యనుమాట కర్థమున్నది. దేశ క్షేమముకొఱకుఁ దమక్షేమ మెంత ఘనమైనను నెంత యమూల్య మైనను దృణప్రాయముగా నెవరిలో విసర్జింపఁబడునో వారిలో దేశభక్తి యనుమాట కర్థమున్నది. దారాపుత్రాదులతో సాంగకముగాఁ జిత్తబుద్ధ్యాత్మలతో నెవ్వఁడు నిష్ఫలాపేక్షతో దేశమునకు దన్నర్పణము చేసికొనునో వాఁడే దేశభక్తుఁడు. అంతేకాని దేశభక్తి దేశభక్తియని యుపన్యాసపీఠములపై గొంతెత్తి యఱచినంత మాత్రమున దేశభక్తి యుదయించునా? దేశప్రజలను సోదరప్రేమతోఁ జూచుటకు మీకు హృదయములే లేనప్పుడు మీకెక్కడ దేశభక్తి! నిశ్చలదైవచింతలేని వానికి దేశభక్తి యుదయించుట వట్టికల్ల. మాంటేగూ షెమ్సుఫర్డు నామస్మరణతప్ప దేవునిపేరైన నెత్తక, యుత్తరగతిసంగతి నంతకంటె నాలోచింపక, స్వార్థపరత్వమును మానలేక సోదరదూషణకు వెనుదీయక, దేశభక్తి దేశభక్తి యని యంభోధితీరమున మీరఱచిన యఱపు లరణ్య రోదనములకంటె భిన్నమా? దేశభక్తి! అది యెంతటివానికిఁ గలుగ వలయును! మనవేదములను పరఖండవాసుల కప్పఁజెప్పి, మనపురాణములను బూతులబుంగలని తిట్టి మన సదాచారము లున్మత్తచేష్టలని నిరాకరించి మన జాతీయగాథల యంతరార్థ మెఱుంగక, మనజాతికిఁ బ్రధాన తత్త్వమేదో మొదలే యెఱుఁగక, దేశభక్తి దేశభక్తి యని బల్లలపై గ్రుద్దినంత మాత్రమున, తుంటపైఁ జఱచుకొన్నంత మాత్రమున మీరు దేశభక్తు లయ్యెదరా! దేశభక్తుఁ డనఁగా దనకుఁ దన దేశీయులకు భేదము తలఁపులో, మాటలో చర్యలో లేనివాఁడు. అట్టివారు మీరగుదురేమో పరిశీలించుకొనుఁడు. ఒక్కనిముసము కన్నులు మూసికొని మనస్సును శాంతిపఱచి యోజించుకొనుఁడు. మనస్సును సుతితోఁ గలిపి వాక్కు పాడుచున్నదేమో పరిశీలింపుడు. కర్మమీపాట కనుగుణముగఁ దాళము వైచుచున్నదేమో కనిపెట్టుఁడు! ఆమూఁటిలో నన్యోన్య మేళనము, సామరస్యము, తత్సంభూతమగు ననిర్వాచ్యమైన రక్తియు శోభించుచున్న వేమో బాగుగా నిదానింపుఁడు. ఎక్కడ వినినను నపస్వరము వెలితి–సుతిదారి వేఱు–స్వరముదారి వేఱు-దెబ్బలో నుసి–ఉసిలో దెబ్బ–వట్టి యపలయగతి–ఇంత యైకమత్యశూన్యత యెన్నఁడైన నీదేశమునఁ గలదా? ఈదేశమునందే యక్కఱ

లేదు. సర్వప్రపంచమున నేదేశమందైన నేకాలమందైన నుండెనని యెవ్వరైన వినియుండిరా? ఇట్టి మన దుస్థితి పరదేశవాసుల కెంత హాస్యాస్పదముగా నెంత నిందాకరముగా నున్నదో కనిపెట్టితిరా? కటకటా? హిమాలయ మేడ్చియేడ్చి కరగికరగి నీరై నీరూపముగ నెగసిపోవఁదగినంత దుర్దశ ప్రాప్తించె ననుట కేమైన సందేహమా? మీదేశాధిష్ఠాన దేవతయగు భారత మాతను భావనామహిమాతిరేకమున మీరు చూడఁగలిగితిరేని యామె బాష్పప్రవాహ ములముందు సింధు గంగా బ్రహ్మపుత్ర గోదావరీ కావేరీనదీతోయసంఘమంతయు నొక్కబిందువైనఁ గాదే! ఈయైకమత్యశూన్యత ప్రతికుటుంబమునఁగూడ వ్యాపించి మహాసంక్షోభమును గలుగఁజేయుచున్నదే! తండ్రి Moderate కొడుకు Extremist కోడలు Non-co-operatrix. మన జాతీయత యిట్లున్నది. చేయి జాఱినకుండ యిన్ని ముక్కలుకాదే-చేత నడవఁబడిన పాదరస మిన్ని శకలములు గాఁజాలదే! మీపూర్వులకున్న జాతీయతలోఁ దేశభక్తిలో సహస్రాంశమైన మీకున్నదా? వారి యైకమత్యములో గోట్యంశమైన మీ కున్నదా? ఇప్పుడు మీకు సమృద్ధిగా నున్నవి-తిట్లు -బూతులు-సిగపట్లగోత్రములు-పంజాబీ మైసూరీ కుస్తీల యొదుపులు-ముష్టియుద్ధములు -కఱ్ఱవిసరులు-ఈసౌభాగ్యమే జాతీయతయగునెడల మీకది పూర్తిగా నున్నది.

నాయనలారా! ఈవిషయమున నే నింతకంటె మాడలాడఁదగదు. రాజకీయవిషయ ములు మాయుపన్యాసవిషయములు కావు. ఈమాటలైన సంఘపక్షమునుండి చెప్పినవికాని మఱియొకటికాదు-ఐకమత్యము లేని సంఘ మెన్నఁడు సంఘముకాదు-ఇఁక జాతియగుట యెట్లు?

గీ. తెల్లసుద్దకు మఱి విభూతికిని బడదు
సుద్దముక్కల రెంటికిఁ జుక్క యెదురు
పగిలిన విభూతిపండులోఁ బ్రబలతరము
లైన తెగల రెంటికిని షష్ఠాష్టకంబు.

గీ. బొగ్గుదారి బొగ్గుది నుద్ది బూడిదలకు
దాని కెప్పుడు నైధనతారవరుస
అరవలకు నాంధ్రులకు గుద్దులాట ధాటి
పైగ బ్రాహ్మణాబ్రాహ్మణ భండనంబు.

ఇంక నుపన్యాసకర్తగారి యుపన్యాసములో విమర్శింపవలసినవి Industries, Fine Arts etc. అయి యున్నవి. వానినిగూర్చి మఱి యెప్పుడైన మాటలాడుదును.''

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

పానుగంటివారి సాక్షినుండి

# వీరేశలింగంతో మధురవాణి

(వ్యూహోజనితం)

– పురాణం • సుబ్రమణ్యశర్మ

మధురవాణి నెత్తిన పాగా, చీరమీద కోటు తొడుక్కుని శాలువా కప్పుకుంటుంది. వీరేశలింగం తలకు ఎర్రపాగా చుట్టుకుంటూ వుంటారు. పంతులుగారు యథాప్రకారం యమబిజీ.

మధురవాణి : వకీలు సౌజన్యారావు పంతులుగారు తమకీ ఉత్తరం యిప్పించారండీ.

వీరేశలింగం : విశాఖపట్నం నుంచి వచ్చావన్నమాట. అప్పారావు పంతులుగారు బావున్నారా? (ఉత్తరం జూచును).

మధురవాణి : మీరు నిశ్చయంగా మహాపురుషులని మా గురువుగారి నమ్మకం.

వీరేశలింగం : నువ్వేమనుకుంటున్నావ్?

మధురవాణి : తెలుగువారికి ప్రాతఃస్మరణీయులని. కన్యాశుల్కం రెండవ ముద్రణకు పీఠిక రాస్తూ అప్పారావు పంతులుగారు - తరతమ స్థాయిలో స్వచ్ఛమైన వాడుకభాషలో, ఇంగ్లీషు ప్రదర్శన నాటకాల అనుసరణలనూ, భారతీయ జీవితాన్ని చిత్రించే ప్రహసనాలనూ భిన్నభిన్న స్థాయిల వాడుకభాషా శైలిలో తన సంకలిత రచనల ప్రథమ సంపుటిగా వెలువరించి, రావ్ బహద్దూర్ వీరేశలింగం పంతులుగారు, బహుశా తనకు తెలియకనే, తెలుగుభాషకు గొప్ప సేవచేశారు. వీటి ఎంపిక ఆయన నిశిత లోకజ్ఞానానికి తార్కాణం. ఎందువల్లనంటే ఆ ప్రథమ సంపుటిలో ఆయన అత్యుత్తమ రచనలున్నాయి. పాఠక లోకాన్ని వుప్పెనలా వూపివేసిన ఆయన రచనలు నిజానికి ఇవే - నన్నారు.

వీరేశలింగం : నారచనలన్నీ నా ఉద్యమానికి సహాయకారులు. సంఘంకోసం సంఘం మంచికోసం ఉద్దేశించినవి.

మధురవాణి : కత్తిలా పదునైనవి కూడా.

వీరేశలింగం : ఇంతకీ నువ్వెవరు? నాతో నీకేంపని -

మధురవాణి : నే నెవరైతేనేమి? మీ మంచి పనులచేత ఆకర్షింపబడి వచ్చాను. నేను మీతో కొంతసేపు ముచ్చటించవచ్చునా?

వీరేశలింగం : నాకు శత్రువులధికం. అందుచేత మారువేషంలో వచ్చిన మాయావికాదు గదా అని అనుమానం.

మధురవాణి : ఇది. (నెత్తిన వున్న పాగాతీసి జుత్తును జారవిడిచి; వెనుకకు తిరిగి తొడుగుకున్న కోటు విడచి, కప్పుకున్న శాలువా వలెవాటుగా వేసుకొని వీరేశలింగం పంతులుగారివైపు తిరిగి) నా వూరూ, పేరూ అడిగితిరి. వూరు విజయనగరం; పేరు మధురవాణి.

వీరేశలింగం : ఎంతమోసము? నేను యాంటీ నాచ్ నని తెలియదా?

మధురవాణి : ఆమ్రపాలిది మా వంశమే. వసంతసేన మా అప్పగారు. ఇంగ్లండులో ఫ్రాన్సిస్ థాంప్సన్ అనే కవి రోజు ఒక పద్యంరాసి తనకు ఆశ్రయమిచ్చిన వేశ్య దిండుకింద వుంచేవాడట. హవుండ్ ఆఫ్ హెవెన్ (స్వర్గ భైరవం) అనే పద్యం అటువంటిదే. భగవంతుడు మనిషివెంట పడతాడు. అదీ విశేషం.

వీరేశలింగం : ఆపాపు. నీకేం కావాలి?

మధురవాణి : ఇటీవల మీకీర్తి శరీరాన్ని తూటులు పొడిచేమాటలు వింటున్నాం. అవి భరింపలేక ఒకసారిమీతో ముఖతా మాట్లాడి తృప్తి చెందుదామని -

వీరేశలింగం : ఏమంటారు? నాకు గ్రంథచౌర్యం అంటకట్టారా? నాపై వ్యభిచారనేరం ఆరోపించారా? నీచబుద్ధి గల వాండ్లయందు యితరుల మేలును నైపుణ్యత యును అసూయతను పుట్టించును. ఘనమైన బుద్ధికలవారు అసూయత లేకనే ఒకరికంటెను తామతిశయించుటకు క్రమము మీరక ప్రయత్నపడియె దరు. (Among the base merit begets envy, among the noble emulation).

మధురవాణి : మీరు యుగపురుషులు మహాపురుషులు కానే కాదట.

వీరేశలింగం : అలా అని నేను చెప్పుకున్నానా? ఇతరులు అంటే దానికి నేను ఉత్తరవాది నెలా అవుతాను? నేను గతించిన 70 ఏళ్ళకు ~~ఈ~~నాడు కొందరు అల్పులు నీచాతినీచంగా సంపుటాలమీద సంపుటాలు ప్రచురిస్తున్నారు నిందలతో నామీద. నేను సంఘసంస్కరణోద్యమం చేపట్టిన కొత్తలో నన్ను రాళ్ళతో కొట్టారు. కోర్టులంట తిప్పారు. చంపించడానికెన్నో ప్రయత్నాలు చేశారు. ఇవేం కొత్తకాదు.

మధురవాణి : మీరు మీ ఇల్లాలు రాజ్యలక్ష్మమ్మగారు పోయాక యూరోపియన్ల వలె విలాసజీవితం గడిపారని వేమన భక్తులొకరు అంటున్నారు. ఇంకా యార్లగడ్డ వారు యిలా వ్యాఖ్యానించారు. 'కాని సంఘసంస్కరణ పంతులుగారి సంపాదనకు ఉపకరించక పోలేదు. వారి రచనలు లాభించాయి. ధనవంతుల య్యారు. జట్కాబండి, గొడ్డుమాంసం పెట్టి పెంచే గండుకుక్క, ఎక్కడెక్క డనుంచీ తెప్పించి నాటిన నానా ఫలపుష్పజాతుల చెట్లు నిండినతోట, వేసవి శీతావాసాలు, దంపతుల సాయంకాల విహారాలు, మూడు నగరాల్లో భవంతులు - అంతా యూరోపియన్ శైలిజీవితం అమర్చుకోగలిగారు దక్షిణభారత విద్యాసాగరులు.

వీరేశలింగం : నాది అప్పుడు చాలా దయనీయ స్థితి. జుట్టు అట్టలు కట్టింది. తలంటుపోసే వారులేరు. వృద్ధాప్యంలో వేళకింత భోజనం పెట్టేవారులేరు. అన్నానికి పోషణకు నానా అగచాట్లు పడ్డాను. పైగా చిన్నప్పటినుంచీ తోడుగా ఊపిరి సలపనివ్వని దగ్గు నా కాలం వాళ్ళంతా చెల్లాచెదరయ్యారు. ఆనాటి విద్యా ర్థులు యువకులు లేరు. అప్పుడు నా శత్రువులు విజృంభించారు.

మధురవాణి : మీ హయాంలో నిర్మించిన పురమందిర పఠనమందిరం నుంచి మిమ్మల్ని బహిష్కరానికి గురిచేయాలన్న తీర్మానం ఘోరంగా వీగిపోలేదా? ఇదంతా ఎందువల్ల?

వీరేశలింగం : అప్పటికి నావంట్లో జవసత్వాలుడిగిపోయినాయి. నా విరోధులేమో వయసులో వున్నారు. కాలం మారిపోయింది. నన్ను ఎలాగైనా బాధించాలని, లొంగదీయాలని, యశోహాని కలిగించాలని శీల నిర్మూలన ప్రమాదం కలిగించాలని నా విరోధుల కృతనిశ్చయం. భార్య పోయాక తరుచు అనారోగ్యానికి గురయ్యాను. ఒకసారి స్మారకం తప్పింది. ప్రాణంపోయిందనుకున్నారు గాని ఎలానో తేరుకున్నాను. నా వయస్సు 62 సంవత్సరాలు. అప్పుడు వచ్చింది మంగమ్మ కేసు.

మధురవాణి : మంగమ్మ కేసేవిటి?

వీరేశలింగం : మానవసేవ అనే తనపత్రికలో నాళం కృష్ణారావు నాగురించి అనుచితమైన అపాత్రపు వ్రాతలు వ్రాశాడు. తరువాత క్షమాపణ చెప్పుకుని రాజీపడ్డాడు. కాని అవే రాతలను టంగుటూరి శ్రీరాములు ఇంగ్లీషులోకి అనువదించి తన కార్లీలియన్ పత్రికలో అచ్చువేశాడు. నేను కోర్టులో దావా చేశాను. బార్డ్స్వెల్ అనే న్యాయాధికారి ముద్దాయిలు దండనార్హులని నిర్ణయించి ఛార్జి చేశాడు. నాళం కృష్ణారావుకి జ్ఞానోదయమైంది కాని శ్రీరాములుకి కాలేదు. అతను ముక్కోపి, దురాగ్రహావేశపూరితుడు.

మధురవాణి : టంగుటూరి ప్రకాశం పంతులుగారి తమ్ముడికి మీతో విరోధం దేనికి?

వీరేశలింగం : చిలకమర్తివారి దేశమాత పత్రికలో శ్రీరాములుగారిపై వ్యంగ్య విమర్శ రాయగా ఆయన కోర్టుకెక్కారు. ఆకేసు కొట్టుకుపోయింది. ఆ అక్కసు మనసులో పెట్టుకుని కార్లీలియన్ పత్రికలో అవాకులు చవాకులు అన్నీ తమకు తెలిసినవికావు, నాళం కృష్ణారావుగారు మానవసేవలో వ్రాసినవే ప్రకటించాడు. అప్పుడు నేను వారిపై కేసు తగిలించాను.

మధురవాణి : మంగమ్మ గొడవ ఏవిటో చెప్పారు కారు.

వీరేశలింగం : ప్రకాశంగారి పుణ్యమా అని శ్రీరాములుగారు జైలు కెళ్ళడం తప్పింది. మంగమ్మ ఎవరనా అడిగావు. భార్య గతించాక నాదగ్గర వుండి అన్నం వండి పెట్టి నాపోషణ చూసేది. మత్సరగ్రస్తులు అసూయాపరులు అన్నమాటలకు ఆమె మనసు ఎంత గాయపడిందో పాపం కడుపుతోవున్న మంగమ్మ కనకుండానే కాలం చేసింది.

మధురవాణి : సరోజినీ నాయుడు వివాహం మీ జీవిత చరిత్రలో ప్రస్తావించలేదని విమర్శకులు తప్పు పడుతున్నారు. ఎందువల్ల -

వీరేశలింగం : ఆ వివాహం నాపెద్దరికంలో నేను జరిపించినట్లు నా జీవితచరిత్రలో రాశానే - సరిగా చూసివుండరు.

మధురవాణి : బ్రాహ్మణేతర మిత్రులతో కలసి భోజనం చేశారా ఎప్పుడన్నా?

వీరేశలింగం : అదో గొప్ప సంగతికాదు. ఎన్నోసార్లు భోజనం చేశా. యజ్ఞోపవీతం కూడా తీసేశాను. బ్రహ్మసమాజ పద్ధతిలో మా అమ్మకు నాన్నకు తద్దినాలు పెట్టాను.

మధురవాణి : మీరు వేమనకు సరిరారని అంటున్నారు కొందరు ఆంధ్రులు.

వీరేశలింగం : నేను నేనే. వేమనకి నాకు పోలికేవిటి? నాన్సెన్స్.

మధురవాణి: ఆడమళయాళం అంటే ఏవిటి?

వీరేశలింగం: నేను సత్యరాజ పూర్వదేశ యాత్రలు అనే పుస్తకం వ్రాసి అందులో ఆడవాళ్ళరాజ్యంలో మగవారు విధేయులుగా ఉండడం చమత్కారంగా రాశాను. నిజంగా అటువంటి రాజ్యం మళయాళంలో వుందనుకున్నారు మనవాళ్ళు.

మధురవాణి: సుబ్రహ్మణ్య భారతికూడా మిమ్మల్ని వ్యంగ్యంగా చిత్రించి ఎక్కిరించారని ఒకరు అంటున్నారు. నిజమా?

వీరేశలింగం : చంద్రిక అనే కథలో మా దంపతుల్ని చేర్చి చిత్రించాడు సుబ్రహ్మణ్య భారతిగారు. జి. సుబ్రహ్మణ్య అయ్యరుద్వారా కలుసుకున్నాం. సంఘ సంస్కరణోద్యమం, వితంతు వివాహాలపట్ల జరుగుతున్న కృషికి ఆదరాభిమానాలు వ్యక్తం చేశాడు. ఆ నాటికి యిటువంటి వితంతు వివాహాలు దక్షినాదిన జరగ గలవని వూహించడానికి కూడా ఆస్కారంలేదు. అతని కెందుకుంటుంది హేళనా భావం? వీరేశలింగం పంతులు వీట్టిల్ విరుందు అనికాబోలు రాశాడు.

మధురవాణి : మిమ్మల్ని కమ్యూనిస్టులు ఆకాశానికెత్తి 'కామ్రేడ్ వీరేశలింగం' చేశారని కొందరికి దుగ్ధ. కొక్కొండ వెంకటరత్నం పంతులుగారివంటి పిచ్చిపండితుడొకడు దొరకడంవల్ల మీ ప్రతిభ ప్రకాశించిందట (నవ్వు).

వీరేశలింగం : (నవ్వి) బ్రాహ్మణులు నన్ను ద్వేషించేవారు కొందరు. నువ్వు చెప్పిందానిని బట్టి బ్రాహ్మణేతరులు కూడా నన్ను ద్వేషించడం ప్రారంభించారన్నమాట యిప్పుడు. ఆంధ్రదేశం కులపిచ్చితో ఎంత కలుషితమైపోయింది?

మధురవాణి : సామినేని ముద్దు నరసింహం నాయుడుగారి హితసూచని చూశారా. ఆయన మొదట వ్యావహారిక భాషావాది అంటున్నారు. అవునా?

వీరేశలింగం : ఆరోజుల్లో వున్న భాషే అది. గ్రాంథిక భాషా ఉద్యమం లేనప్పుడువ్యావహారిక భాషా ఉద్యమం అనేది వుండదు. జనులు వ్యవహరించే భాష అది. నాయుడు గారి హితసూచని చూశా. బందరులో పురుషార్థ ప్రదాయిని అంతకుముందే తత్వబోధిని అని కొన్నాళ్ళు వచ్చి ఆగిపోయిన పత్రిక ఎన్నో విషయాల్ని చర్చించింది. చదవటం రాయటం వేరు; ఆచరణలోకి తీసుకు రావటం వేరు. వృత్తాంతిని పత్రికలో 1840 నాటికే సాంఘిక సమస్యలు వాటి పరిష్కారాల ప్రస్తావనవుంది. వుండటం వేరు, చేసి చూపించడం వేరు.

మధురవాణి : వారు లేకపోతే వీరికి జ్ఞానోదయం కాదని నిర్ధారించడం విమర్శకుల తప్పు. నేను పుట్టకపోతే ఎవర్ని పెళ్ళి చేసుకునేవారు అని అడిగినట్లుంది.

వీరేశలింగం : నాకాలంలోని సాంఘిక సమస్యలకు వేమన కాలంలోని సాంఘిక సమస్యలకు పోలిక ఎక్కడ?

మధురవాణి : మీకు రావుబహద్దూర్ బిరుదు రావడంతో అహంకారం పెరిగిందట. మీ శిష్యులు అంటున్నారు.

వీరేశలింగం : ఆమాత్రం అహంభావం స్వచ్ఛంద చారిత్ర్యము లేకపోతే నన్ను నిలువు లోతున అణచిపారేసేవారు. పాము బుసకొట్టాలి కరవకపోయినా.

మధురవాణి : మీరు మెట్రిక్యులేషన్ ప్యాస్ కాలేదటగదా -

వీరేశలింగం : ఎవడా కూసింది?

మధురవాణి : లియోనార్డ్ అనే పరిశోధకుడు తెలుగు సరిగా రానివాడు (నవ్వు)

వీరేశలింగం : నేను మా అమ్మ పోలిక. ఆవిడ పట్టుదల, దయ, కోపం అన్నీ నాకు సంక్రమించాయి.

మధురవాణి : ప్రకాశం పంతులుగారు నెగ్గించిన యేలూరి లక్ష్మీనరసింహంగారి కేసేవిటి?

వీరేశలింగం : ఈ యేలూరి లక్ష్మీనరసింహం, తండ్రిలేని, ఇంకా కాపురానికైనా వెళ్ళని నవ వధువుమీద దుశ్చింతతో, హేయమైన దుర్మార్గ ప్రవర్తనతో పరమ క్రూరంగా, నీచాతినీచంగా, ఆపిల్ల మగడ్ని తనకు వశం చేసుకొని, ఆయింటిమీద రాళ్ళు వేయించాడు. అటువంటి నీచుడ్ని ప్రకాశం పంతులుగారు తప్పించాడు ఆయన పార్టీవాడు కనుక. ఇతను కొద్దిరోజులు నా శిష్యుడు కర్మకాలి.

మధురవాణి : మరి ఆత్మూరి నరసింహంగారు మీకు గురువా?

వీరేశలింగం : కొద్దికాలం నాకు గురువు. ఈయనది బందరు. కొన్నాళ్లు ఉపాధ్యాయులుగా పనిచేశారు. తరవాత ప్లీడరైనారు. 'దంభాచార్య ప్రహసనం' అనే ప్రహసనం వీరిమీదే రాసింది. వితంతు పునర్వివాహ నిధి విషయంలో పైడా రామకృష్ణయ్య గారు మరణించగా ఆ నిధి ఏమైందోకూడా తెలీకుండా పాడుచేశారు. ఈయన బ్రహ్మ సమాజంనుంచి వైష్ణవంలోకి మారాడు. ఇక నువ్వు వూహించుకో.

మధురవాణి : మీకు జాతీయావేశం లేదనీ, బ్రిటిష్ భక్తులనీ నిందిస్తారు. దీనికేమంటారు?

వీరేశలింగం : 1914దాకా ఇండియన్ నేషనల్ కాంగ్రెసువారు బ్రిటిష్ ప్రభువులపట్ల విధేయ విశ్వాసభక్తి ప్రకటనలు చేసేవారు కాదా? అప్పటిదాకా జాతికి స్వతంత్ర పతాకం లేదే? అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్‌ల ఆత్మ బలిదానాన్ని భారతజాతీయ కాంగ్రెస్‌వారు తీర్మానరూపంగా కూడా సంతాపం వెల్లడించలేకపోయారు. సంఘసంస్కరణం ముందు దేశ స్వాతంత్ర్యోద్యమం తరువాత అని నమ్మాను.

మధురవాణి : మీకు స్పర్ధ ఎక్కువంటారు మీ శత్రువులు.

వీరేశలింగం : స్పర్ధ లేకపోతే విద్యకాదుగదా ఏదీ రాణించదు.

మధురవాణి : అమెరికన్ పరిశోధకుడు లియోనార్డు మీమీద కొంత బురద చల్లిపోయాడు.

వీరేశలింగం : ఆ బురదలో యింకా కొన్ని తిరుగుతున్నాయి. అసలు నన్నడిగితే సామినేని వారిని వేమనను యిలాంటివారిని అడ్డం పెట్టుకుని కులద్వేషం చిమ్ముతున్నారేమోనని అనుకుంటాను. ఏది ఏమైనా నాకాలంలో కొన్ని అనర్థాలుంటే అవిపోయి కొన్ని కొత్త అనర్థాలు యిప్పుడు పుట్టుకొచ్చాయి.

మధురవాణి : మీరు బ్రాహ్మణ సంఘం మీదే విరుచుకుపడ్డారని బ్రాహ్మణ సంఘసంస్కర్త మాత్రమేనని మరోవాదన.

వీరేశలింగం : రోగం ఎక్కడ అధికంగా వుంటే అక్కడ చికిత్స. నా దృష్టిలో మొత్తం సమాజం వుంది

మధురవాణి : మీరు మన పురాణాలను నీతిశాస్త్రాలను తీవ్రంగా ఆక్షేపించారట గదా!

వీరేశలింగం : అది దుష్ప్రచారం. అయితే పారదారికమైన శృంగారాన్ని తారాశశాంకం వంటివి తీవ్రంగా గర్హించాను. అశ్లీల గ్రంథాలను తిట్టినమాట నిజమే.

మధురవాణి : మీరు మనవాళ్లని తెగడి పైవాళ్ళని అంటే బ్రిటిష్‌వారిని మెచ్చుకున్నారని అభియోగం. ఏమంటారు?

వీరేశలింగం : 'మన దేహమున బుట్టిన వ్రణమని మనకది సుఖమియ్యదు. అరణ్యమున బుట్టిన చెట్టని మందు వ్యాధిని బోగొట్టి సుఖమియ్యక మానదు. సత్యమెక్కడి దైననూ సుఖప్రదమును గ్రాహ్యమునేయగును' అని వివేక వర్ధనిలో వ్రాశాను 1913లో. 'మన పూర్వులు బుద్ధిహీను లనియు మనలో నేదియు మంచిది లేదనియు మాయభిప్రాయమెంత మాత్రము కాదు.'

మధురవాణి : మీమీద అభియోగం ఏమంటే - 'మన వేదశాస్త్ర పురాణేతిహాసములందలి ఉత్తమ ధర్మములను వివరించి మన పూర్వనాగరికతలోని విశేషములను వర్ణించి, ఉత్తమాదర్శములను చిత్రించి పూర్వులవలె సాహసౌదార్యములను, సద్గుణములను అలవరచుకొని అభివృద్ధి చెందవలెననుభావము కలిగించలేదు' అని.

వీరేశలింగం : నాతరవాత వచ్చిన విశ్వనాథ సత్యనారాయణ ఆపని చేశాడు కదా (నవ్వు)

మధురవాణి : విగ్రహారాధనను నిరసించడం, హేతువాదులు కావాలనడం, స్వతః ప్రమాణమే తనకిష్టమనడం, బ్రాహ్మణాచారాలను భావాలను .విశ్వాసాలను విమర్శించడం కొందరికి నచ్చలేదు.

వీరేశలింగం : బెంగాలు చరిత్ర వేరు. మహారాష్ట్ర చరిత్రవేరు. నాకాలంనాటి ఆంధ్రదేశం వేరు. బ్రహ్మ సమాజం తగ్గాక దివ్యజ్ఞాన సమాజం అనిబిసెంటు గాంధీగారు రామభజన అన్నీ వచ్చాయి కదా. నా పనిఅంత వరకే. చారిత్రక నేపథ్యంనుంచి స్థితిగతుల నుంచి సంఘటనలను విడగొట్టి చూడకూడదు. నన్నుకూడా.

మధురవాణి : ఈశ్వరభక్తి యుక్తుని క్షితీశ్వరమాన్య పరోపకారితా
శాశ్వత కీర్తి కామముఖ శత్రు విజేత వివేకవర్ధనా
ర్థశ్వ సనోపకారమతి రాయబహద్దరు కందుకూరివీ
రేశ్వరమంత్రి పుంగవు స్మరించిమదిం గొనియాడ జెల్లదే!

(వచ్చేసంచికలో చలంతో మధురవాణి)

# విశ్వవిఖ్యాత నాటక కర్త

## హెన్రిక్ ఇబ్సన్

సేకరణ
అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

ఏ రచనైనా రాయడం కష్టమే. సృజనాత్మక రచనైతే మరీను. అదే మౌలిక రచన అయితే చెప్పవలసిన పనేలేదు. తన రచనా వ్యాసంగానికి సరిహద్దురేఖలను విస్తృతం గావించడానికి తన కృషినంతా ఉపయోగించాలంటే స్వయమాపాదిత శిక్షణ, బౌద్ధిక పరిశ్రమ ఎంతగానో కావలసి ఉంటుంది. కాని ఇదంతా ఇబ్సన్‌లో పుష్కలంగా ఉంది.

ఆధునిక నాటకాన్ని అతడు కనిపెట్టాడు. ఇప్పటికీ గూడా ప్రపంచ నాటక సాహిత్యం మొత్తంలో ప్రముఖ భాగం అతడి నాటక రచనే! అతడు రంగప్రవేశం చేసేటప్పటికి ఐరోపా రంగస్థలం బక్కచిక్కి, శూన్యమై నిర్వీర్యంగా ఉంది. అటువంటి దానిని ఒక్క శక్తిమంతమైన కళారూపంగా మార్చాడు. తన దేశపు రంగస్థలినే కాక ప్రపంచనాటకరంగాన్నే పరివర్తించాడు.

నాటకరంగంలోనే కాక, సామాజికరంగంలో గూడా అతడు తన ముద్ర వేశాడు. రూసో ఆడ, మగని అందరిని ప్రకృతికి, సహజత్వానికి దగ్గరవ్వమని ప్రబోధిస్తే, ఇబ్సన్ మగవారిని, ముఖ్యంగా ఆడవారిని, సామాజిక నీతికంటే, వ్యక్తిస్వేచ్ఛ, అంతరాత్మ ప్రబోధానికి తలవంచ మన్నాడు. స్వేచ్ఛాయుతసమాజానికి నాంది పలికాడు. ఆధునికతా హజారచపానికి అతని రచనలు మూలస్తంభాలయ్యాయి.

అతడు చాలా పేదవాడు, అతడు పుట్టిన దేశం నార్వే అంతకంటే పేదది. సాంస్కృతికంగా గూడా బాగా వెనకపడిన దేశం. ఇది చాలాకాలం డెన్మార్క్‌లో రాష్ట్రంగా ఉన్న కారణాన, డేనిష్ మహాసంప్రదాయానికి (great tradition) కు గురైంది. పద్యం గద్యం, నవల నాటకం - అన్నీ డేనిష్ సంస్కృతికి సంబంధించినవే. నార్వే మొదటి విశ్వ విద్యాలయం 1813లో స్థాపింపబడింది. 1850 నాటికిగాని ప్రథమ నార్వేజియన్ రంగస్థలి నిర్మితం కాలేదు. మనకు సాహితీ భాష అంతా సంస్కృతం ఎలాగుండేదో, తెలుగులో రాయడం ఎంత అనాగరకమూ, అవమానకరమో అక్కడ ఆరోజుల్లో నార్వే భాషలో రాయడమంటే అంతే. సంస్కృతీ సాహిత్యమంతా డేనిష్ మయం.

20 మార్చి 1828లో ఇబ్సన్ స్కైయన్‌లో జన్మించాడు. ఇబ్సన్ అందరికంటె పెద్దవాడు. ఇతనికి నలుగురు తమ్ముళ్ళు ఒక చెల్లి. తండ్రి నడ్ ఇబ్సన్. ఇతడు వ్యాపారి. తల్లి నావికా కుటుంబం నుంచి వచ్చింది. ఇబ్సన్‌కు ఆరేళ్ళు వచ్చినప్పుడు తండ్రి దివాళా తీసి చితికి పోయాడు. "The Wild Dnek" లో ముసలి ఇక్డల్ అయ్యాడు.

తల్లి ఒకప్పుడు మంచి అందగత్తె; నటి. అంతర్ముఖి అయి ఇప్పుడామె బొమ్మలతో మారు మూల ఆడుకొంటోంది. కుటుంబం అప్పుల్లో జీవించింది. ముఖ్యాహారం బంగాళా దుంపలు. అంతేకాదు. ఇబ్సన్ వట్టి అనాకారి; పైగా అతడు అక్రమ సంతానమనే ముద్ర క్రింద బ్రతకాల్సివచ్చింది. స్థానిక విటుడొకరితో అతడి తల్లికి సంబంధం కలిపారు. దీనిని

ఇబ్సన్ అప్పుడు నమ్మి, బాగా తాగినప్పుడు ఇదే విషయాన్ని వాగేవాడు. కాని ఇది నిజమని చెప్పే ఆధారాలేమీ లేవు.

ఇటువంటి అధోగతి స్థితి నుంచి స్వయంగా చదువుకొని, 1850ల నాటికి విశ్వ విద్యాలయ చదువులు పూర్తి చేశాడు. అతడు పద్యం రాశాడు. అనుప్రాసరహిత నాటకాలు రాశాడు. నాటక విమర్శచేశాడు. కాని అతడి మొదటి రచన అయిన 'Norma' ప్రదర్శితం కాలేదు. అలాగే 'St John's Night' తోనూ అదృష్టం కలిసి రాలేదు. బెర్గెన్‌లో ఆడిన అతడి మూడవ నాటకం "The Warriors Barrow" విజయవంతం కాలేదు. అతని నాలుగో నాటకం "Lady Ingar of Ostrat", అతడి పేరు బయటపెట్టకుండా ప్రదర్శించినా, అదీ సఫలం కాలేదు. కాస్త ప్రజల దృష్టిని ఆకర్షించిన అతడి నాటకం "The Feast at Solboug".

సంగీతకర్త ఓల్ బుల్ స్థాపించిన నాటకమండలిలో నెలకు ఐదు పౌండ్ల జీతంపై అన్ని రకాల చాకిరి ఆరేళ్ళు పనిచేశాడు. ఆ తరవాత నూతనంగా పెట్టిన క్రిస్టియానా నాటక మండలిలో మరో ఐదేళ్ళ అనుభవం సంపాదించాడు. ఈ నాటక మండలి దివాళా తీయడంతో అతడి ఉద్యోగం ఊడింది. పెళ్ళైంది. గొంతు లోతు అప్పులు. కుంగిపోయాడు. విపరీతంగా తాగేశాడు.

అతడికి మొదటి విజయం 1864లో "The Pretenders" అనే గద్య నాటకంతో వచ్చింది. అతనికి కీర్తి మూడు తరంగాలలో వచ్చింది. మొదటిది "Brand and Peer Gyut" (1866-67)తో వచ్చింది. దీని మూలతత్వం సనాతన భౌతికవాదాన్ని ఎదిరించి, సమాజం చెప్పిన నియమాలను కాదని వ్యక్తి అంతరాత్మ ప్రబోధానికి తలవగ్గడం. ఇదే అతడి జీవిత తత్వం. ఇదే అతడి అన్ని రచనల వెనుక నర్మగర్భంగా ఇమిడి ఉంది. 1866లో ఇది ప్రచురితమైనప్పుడు పెద్ద దుమారం లేచింది. దీనితో అతడు ఛాందస భావ వ్యతిరేక నాయకుడుగా ఎదిగి పోయాడు. అతడి పేరు స్కాండినేవియా అంతటా మారుమ్రోగి పోయింది.

రెండవ తరంగం 1870లో వచ్చింది. Brand తో విప్లవ భావాలను నాటకీకరించాలనే నిర్ణయానికి వచ్చాడు. నాటకాలను చదవడం కంటే, ఆడడం చేస్తే ఎక్కువ ప్రభావకంగా ఉంటుందని గ్రహించాడు. దీనితో అతడు పద్యాన్ని వదిలి గద్యాన్ని చేపట్టాడు. దీనితో ఒక రకమైన నూతన రంగస్థల వాస్తవికవాదం రూపం దిద్దుకొంది. దీనితో 'గద్యం దృశ్యాలకు, పద్యం భావాలకు' బాగుటుందని అతడు అన్నాడు. మహారచయితల్లాగే ఇతడు ఒకసారి రాసిన విషయాన్ని పునరుక్తి చేయలేదు. అతడు వేసే ప్రతి అడుగు నూతన అజ్ఞాత ప్రపంచంలోకే వేశాడు. ఇతడి నూతన విధానానికి ఫలితంగా "Pillars of Society" (1877), "A Dolls' House" (1879) "Ghosts" (1881) ఆవిర్భవించాయి. ఇదే సమయంలో విక్టోరియా మధ్యయుగ సంస్కృతి బద్దలైంది. సమాజంలో వ్యాకులత, అలజడి నెలకొనసాగాయి. ఇబ్సన్ డబ్బు శక్తిని, స్త్రీల అణచివేతను, ఎవరూ నోరు మెదపని "సుఖ రోగాల" గురించి ఎన్నో ప్రశ్నలు వేశాడు. ప్రాథమికమైన నైతిక, రాజకీయ సమస్యలను అతడు ప్రజల భాషలో రంగస్థలాన ఎక్కించాడు. 'Pillars' మధ్య ఐరోపా సామాజికులను దున్నివేసింది. 'A Dolls House' ఆంగ్లో–సాక్సన్ ప్రపంచాన్ని కుదిపి వేసింది. ఇవి రెండు మొదటి ఆధునిక నాటకాలు. ఇవే అతడిని ప్రపంచ నాటకకర్తగా మార్చివేశాయి.

అతడి దృష్టి రాజకీయ, నైతిక సమస్యలనుంచి వైయక్తిక స్వేచ్ఛ పైకి మరలడంతో అతడి కీర్తితరంగం మూడవ దశను అందుకొంది. మానవుని అస్తిత్వ సమస్యలలో కెల్ల ఈ వ్యక్తి స్వేచ్ఛా సమస్యే అతడి మనస్సును ఆకట్టుకొంది. ''ప్రతి ఒక్కరూ తమ విశిష్ట ప్రత్యేక అవసరాలకి అనుగుణంగా స్వేచ్ఛను సంతరించుకోవడంలోనే 'విముక్తి' (Liberation) ఉంది''. అని తన నోట్ బుక్ లో రాసుకొన్నాడు ఇబ్సన్. సమాజంలోని ప్రజల వాస్తవ ప్రవర్తన ఇటువంటి వ్యక్తిక స్వేచ్ఛకు హామీ ఇవ్వకపోతే వైధిక (Formal) రాజకీయ స్వేచ్ఛల వల్ల ఉపయోగం ఏమీ లేదన్నాడు. ఈ సిద్ధాంతానికి అనుగుణంగా అతడు 'The wild Duck' (1884) 'Rosmersholm' (1886) 'Hedda Gabler' (1890) 'The Master Builder' (1892), 'John Gabriel Brokman' (1896) నాటకాలను రాశాడు. ఇవి మొదట ఎవరికీ అంతుబట్టలేదు. గందరగోళం సృష్టించాయి. కాని ఇవే అతడి నాటకాలలో కెల్ల విలువైనవి. ఈ నాటకాల్లో అతడు మానవుని మనస్సు (Psyche) ను స్వేచ్ఛ కోసం అది పడే తపనను అన్వేషించాడు. అచేతనను అవలోడనం చేశాడు. ఒక మనిషి మరో మనిషిపై ఎలా పెత్తనాన్ని చెలాయిస్తాడనే 'భయానకమైన సమస్య'ను పరిశీలించాడు. ఆ కాలపు డేనిష్ విమర్శకుడు, అతడి స్నేహితుడూ అయిన జార్జి బ్రాండెస్ ఇలా అన్నాడు. ''నాటి పరిస్థితుల్లో పుట్టే భావాలతో ఉత్తేజంతో ఏదో అంతు బట్టని పద్ధతిలో సంబంధాలు నెలకొలుపుకోగలిగేవాడు. అధః పాతాళంలో ఎక్కడో జరిగే భావాల గలగలలను అతడి చెవి పసికట్టేది''.

ఆతడి భావాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసరించాయి. ఆ నాటకాలలోని బాధితులతో, పీడితులతో, దోపిడిదార్లతో తమను తమ ప్రక్కవారిని తాదాత్మ్యం చేశారు ప్రపంచ మంతటా సామాజికులు. సనాతన విలువల మీద, వ్యక్తిక స్వాతంత్ర్యం మీద, మానవాళిలో ప్రతి ఒక్కరికి సాఫల్యం పొందే అవకాశం ఉండాలనే ఆధునిక భావాలకు ప్రపంచం స్వాగతం పలికింది. అతడి చివరి దశకంలో (1906లో మరణించాడు) రష్యాలో టాల్‌స్టాయ్‌లా, ప్రపంచ రచయితల, ద్రష్టల స్థాయికి ఎదిగిపోయాడు. విలియమ్ ఆర్చర్, జార్జ్ బెర్నార్డ్ షా లాంటి రచయితలు అతడి కీర్తిని ఉగ్గడించారు.

రోజూ కేఫ్ ఆఫ్ గ్రాండ్ హోటల్ ఒక మూల అద్దం ముందు కూచొని, ఆ అద్దంలో ఆ హోటల్ గదిని మిగతా భాగాన్ని అవలోకిస్తూ ఒకటి రెండు బీర్లు తాగేవాడు వార్తాపత్రిక తిరగవేస్తూ. ఈ దృశ్యం సర్వ సామాన్యం. అతడు ఆ హోటల్ లో క్రమం తప్పకుండ ప్రవేశించగానే ప్రతిరోజు ఆ గదిలోని ప్రతి ఒక్కరూ లేచి నిలబడి తమ టోపీలను తీసి అభివాదాలు చేసేవారు. అతడు కూర్చోక ముందు ఎవరూ కూచోవడానికి సాహసించే వారు కారు. అయితే అతడి దగ్గరకు వచ్చి ఎవరూ మాటాడ సాహసించేవారూ కారు.

మానవాళి కోసం కంట తడిపెట్టిన, సనాతన సాంప్రదాయక శృంఖలాలను ఛేదించడం బోధించిన మహానాటకకర్త వ్యక్తులకు అంత దూరంగా ఎందుకు ఉండేవాడు. వారిని గురించి పత్రికల ద్వారా మాత్రమే ఎందుకు తెలుసుకొనే వాడు? ఎందుకు ఎల్లప్పుడు ఒంటరిగా ఉండడానికి ఇష్టపడే వాడు? ఎక్కడ నుంచి వచ్చింది ఆభయానక, స్వయం విధిత ఏకాంతం?

దూరపు కొండలు నునుపు. దగ్గరగా చూస్తే గాని అసలు రంగు బయటపడదు. మొదట్లో చాల సరళంగా, నిరాడంబరంగా ఉండే మనిషి కీర్తి పెరగడంతో, పటాటోపాన్ని పెంచాడు. బంగారపు పన్ను, తల ఉన్న చేకర్రను చేతపట్టాడు. విక్టోరియా మహారాణి మనుమరాలు

మేరీలూయీ రాకుమారి, ''అతడు అప్పుడప్పుడు తల దువ్వుకోవడానికి టోపీ లోపల చిన్న అద్దాన్ని అమర్చుకొన్నాడు'' అని రాసింది. జాన్ పాల్‌సన్ అనే రచయిత అతడి గురించి ఇలా రాశాడు. తోక ఉన్న కోటు, దానిపై గౌరవ బిరుదులను సూచించే రిబ్బన్లు, సిల్కుటోపీ, బంగారు కళ్ళజోడు... పెదవి విప్పని నోరు... నేను మూయబడిన పర్వత కుడ్యం ముందు నిలబడ్డాను. అది అభేద్యమైన గోడ''. ఉప్సలా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ పట్టం ఇచ్చిన తరవాత తనసందరు ''డాక్టర్'' అని సంబోధించడం తన వాంఛితమని తెలియజేశాడు. డ్రెస్ చేసుకోవడానికి రోజుకు ఒక గంటకాలం వెచ్చించే వాడు.

అతడి గర్వం అంచులు దాటింది. బహుమతులు గౌరవాల పిచ్చి అంతా ఇంతా కాదు. వాటి కోసం అతడు అర్రులు సాచాడు. రాజు కారల్ XV అతడిని ''ఆర్డర్ ఆఫ్ వస''తో సమ్మానించాడు. దానిని అతడు ఇంట్లో కూడా పెట్టుకు తిరిగేవాడు. ''ఆర్డర్ ఆఫ్ డానే బోర్గ'' కోసం డేనిష్ న్యాయవాదిని సహాయం అర్థించాడు. ''నార్వేలో ఇటువంటి గౌరవాల ప్రభావం ఏమిటో మీకు తెలియదనుకొంటాను... డేనిష్ బహుమతి ఇక్కడ నా గౌరవాన్ని ఇనుమడింపజేస్తుంది... ఇది నాకు చాలా ముఖ్యం'' అని ఆ న్యాయవాదికి రాశాడు. ఇటువంటి గౌరవాలను ఏర్పాటుచేసే అమెరికన్ బ్రోకర్‌కు ''ఈజిప్షియన్ మెడల్ కావాలని అది నాకెంతో అవసరమని'' రాశాడు. చివరకు టర్కిష్‌మెడల్‌ను సంపాదించాడు. 1873లో నార్వీజియన్ ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఒలాఫ్, ఆస్ట్రియన్ గాంగ్‌లు లభించాయి. అయినా అతడి దాహం తీరలేదు. ఇంకా మరిన్నింటి కోసం ప్రయత్నించాడు. ''నాకు వ్యక్తిగతంగా ఇటువంటి మెడల్స్, గౌరవాలు అంటే ఏ మాత్రం ఇష్టం లేదు. వాటంతటవి నా కెదురవుతుంటే నేను వాటిని కాదనలేదు'', అని ఒక స్నేహితునితో చెప్పుకొన్నాడు. కాని ఇది పచ్చి అబద్ధం. మెడల్స్ కోసం అతడు ఏమైనా చేస్తాడు. ''రాజుగారి రథం దారిలో వస్తుంటే, అందులో ఎవరూ లేకపోయినా, టోపీ తీసి, అ రథానికే అభివాదం చేస్తాడు'' అని హాన్స్ హెయబర్గ్ అనే అతడు ''ఇబ్సన్ – ఎ పోర్‌ట్రయిట్ ఆఫ్ ది ఆర్టిస్ట్'' అనే గ్రంథంలో రాశాడు. పోనీ ఇది అబద్ధం అనుకొన్నా, అవసరం ఉన్నా లేకపోయినా అన్ని సమయాల్లోను అతడు మెడల్స్ ప్రదర్శనను మాత్రం మానలేదు. 1878లో ఒక మామూలు క్లబ్ డిన్నర్‌కు, కుక్క మెడలో పట్టెడలా, మెడల్స్ అన్నీ కూర్చిన పట్టెడను మెడలో వేసుకొని వచ్చాడు. కొన్ని రోజులు అతడు ప్రతి సాయంత్రం వాటిని ధరించేవాడు.

అతడు పెద్ద తాగుబోతు కాదు కాని, అతడి నాలుక మాత్రం ''ఆటవిక''మైంది. ఒక డినర్ పార్టీలో కొంచెం డ్రింక్ ఎక్కువైంది. అక్కడే ఉన్న ఆగస్టు లారెంజ్ అనే చిత్రకారుని పట్టుకొని ''నీవు రెండు కాళ్ళ మీద నడవతగిన వాడవు కావు, నాలుగు కాళ్ళమీద ప్రాక వలసిన వాడవు'' అని తిట్టాడు. ''అలా అరక్షితుడైన క్షయ వ్యాధి పీడితుడైన చిత్రకారుని తిడుతూ ఉంటే మాకంతా మాటపడిపోయింది'' అని Knudtzon అన్నాడు. క్రిస్టియానాలో అతడి గౌరవార్థం బ్రహ్మాండమైన విందు చేస్తే ఆ విందులో బాగా తాగి అతిథి మర్యాదను గూడా పాటించలేదు. బ్రాండెజ్ ఆ సభలో ఇబ్సన్‌ను ఎంతగానో మెచ్చుకొంటూ మాటాడితే దానికి తిరుగు సమాధానం చెప్పక పోగా ''నాకు నార్వీజియన్ సాహిత్యం గురించి ఏమీ తెలియదు'', అని అతడి అతిథేయునే అగౌరవపరిచాడు. మరికొన్ని సమ్మాన సభలలో బాగా తాగి ''ఏమిటి, ఏమిటి, ఏమిటి?'' అని అనడం తప్ప మరేమీ మాటాడలేకపోయే వాడు.

తన ఇటువంటి ప్రవర్తనకు చిన్ననాటి గాయాలే కారణమన్నాడు. తన అసుఖకర బాల్యానికి తలిదండ్రులను బాధ్యులను చేశాడు. ఒకసారి స్కైయన్ విడిచిపెట్టిన తరవాత మళ్ళీ తన కుటుంబంతో సంబంధం పెట్టుకోలేదు. అంతేకాదు; 1858లో, ధనవంతుడైన తన అంకుల్ (క్రిస్టియన్ పాన్) దగ్గర డబ్బు అప్పుగా పుచ్చుకోవడానికి స్కైయిన్ వెళ్ళినప్పుడు తన తలిదండ్రులను చూసిరాలేదు. 1867లో తోటి రచయితకు (ఇతడి కూతురు ఇబ్సన్ కొడుకుని చేసుకొంది) రాసిన దారుణమైన ఉత్తరంలో ''కోపం నా బలాన్ని పెంచుతుంది. తల్లి గర్భంలో ఉన్న బిడ్డ అయినా సరే నేను వదిలి పెట్టను.. నా జీవితమంతా నా తల్లిదండ్రుల ముఖం చూడలేదు. ఎందుకంటే అపరిపక్వ అవగాహనతో గూడిన సంబంధాలను నేను కొనసాగించలేదు'' 1877లో తండ్రి చనిపోయే నాటికి నలభై ఏళ్ళుగా అతడితో సంబంధాలు లేవు. తన అంకుల్‌కు రాసిన ఒక ఉత్తరంలో దీనికి కారణం, ''మొదటినుంచి ఉన్న అసంభవమైన పరిస్థితులు ముఖ్య కారణం'', అని రాశాడు. దీనికి అసలు అర్థం ఏమిటంటే, ''వాళ్ళు (తల్లిదండ్రులు) దిగజారిపోయారు. తాను పైకి ఎదుగుతున్నాడు. వాళ్లు తనని వాళ్లతోపాటు క్రిందకు లాగకూడదు''. వికలాంగుడైన తన తమ్ముడికి గూడ అతడేమీ సహాయపడలేదు. అతడు అమెరికా వెళ్ళి అక్కడ చనిపోయాడు. అతడి సమాధి మీద రాత ఇలా ఉంది. ''అపరిచితులు గౌరవించారు. అపరిచితులు ఖననం చేశారు.''

అతడి జీవితంలో ఈ కుటుంబ చరిత్ర కంటే మరో రహస్యమైన కథ ఉంది. 1846లో, పద్దెనిమిదేళ్ళ వయస్సులో, కెమిస్టు షాపులో పనిచేస్తూ ఉండగా, అతనికంటే పదేళ్ళు పెద్దదైన, ఆ షాపులోనే పనిచేస్తున్న ఎల్సీ సోఫీ జెన్స్ డాటర్‌తో ''వ్యవహారం'' నడిపాడు. ఆవిడ ఇతడికి 9 అక్టోబరు 1846లో హాన్స్ జాకబ్ హెన్రిక్‌సన్ అనే పిల్లవాణ్ణి కన్నది. మార్క్స్ వెంచెన్ లాగానే ఈమె పుట్టింటికి వెళ్లి ప్రసవించి, చాలా విచక్షణ జ్ఞానంతో వ్యవహరించింది. నార్వేజియన్ చట్టం ప్రకారం తల్లీబిడ్డలను సాకవలసి ఉంది. తన పేదరికం పైగా వీరిద్దరు. దీనితో అతడు తల్లిని, బిడ్డనూ ఎప్పుడూ క్షమించలేదు. రూసో, మార్క్స్‌ల లాగానే ఇతడు కూడా హాన్స్ జాకబ్‌ని తన కొడుకుగా ఎప్పుడూ అంగీకరించలేదు. పిల్లవాడు కమ్మరి వృత్తిని స్వీకరించాడు. 74వ సంవత్సరంలో 5 జూన్ 1892న అనాథగా ఎల్సీ చనిపోయింది. బహుశా ఈమె మరణవార్త ఇబ్సన్‌కు చేరి ఉండదు.

హాన్స్ జాకబ్ అచ్చంగా తండ్రిని పోలి ఉండేవాడు. ఇతడు బాగా చదువుకొన్నాడు. అప్పుడప్పుడు క్రిస్టియానాకు వస్తూపోతూ ఉండేవాడు. ఇబ్సన్ రహస్యం తెలిసిన కొందరు, ఇతనిని గ్రాండ్ హోటల్‌లో రోజూ ఇబ్సన్ కూచునే కుర్చీలో అతని బట్టలు లాంటి బట్టలు వేసి కూచోబెడితే ఎలా ఉంటుందా అని ఆలోచించారు. అయితే వా ఆ సాహసం చేయలేకపో యారు.

తండ్రిని ఇతడు 1892లో మాత్రం ఒకసారి డబ్బు కోసం కలిశాడు. తండ్రి తలుపుతెరచి, తన 46 ఏళ్ళ కొడుకుని మొదటిసారి చూశాడు. తమ సంబంధాన్ని అతడు కాదనలేదు. కొడుకు చేతిలో ఐదు క్రౌనులు పెట్టి, ''మీ అమ్మకు నేను ఇచ్చింది ఇంతే. నీకు కూడా ఇంతే చాలు'' అని చెప్పి అతడి ముఖాన తలుపు మూసివేశాడు. తండ్రి కొడుకు మళ్ళీ కలవలేదు. తండ్రి తన వీలునామాలో కొడుక్కి ఏమీ రాయలేదు. హాన్స్ జాకబ్ 20 అక్టోబరు 1916లో మరణించాడు.

ఇబ్సెన్ 1858లో సుజానా థొరెసన్‌ను వివాహమాడాడు. ఆమె పుస్తకాల పురుగు. అతడెప్పుడూ ఏకాంతంగా ఉండడానికి ఇష్టపడే వాడు. పెళ్ళి పెళ్ళికోసమే అన్నట్లుగా వారిమధ్య సాగింది. ఈ పెళ్ళి వల్ల ఇబ్సెన్‌కు జరిగిన లాభమేమిటంటే, అతడి రచనలు విఫలమైనప్పుడు అతడు చిత్రకారుడుగా మారతానంటే, ఆమె పడనీయలేదు. అతడిని రచయితగానే ఉంచింది. వారి మధ్య సంబంధాలు అంత సజావుగా లేవు. వారికి ఒక పిల్లవాడు సిగర్డ్ పుట్టాడు. అతడు పుట్టాక ఇక పిల్లల్ని కనను అంది ఆమె. దానికి అర్థం సెక్సు వద్దని. అప్పుడప్పుడు అతడు భార్యను వదిలివేసి హెల్డర్ హేండర్‌సన్‌ను చేసుకొంటాడని రూమర్లు వచ్చేవి. 7 మే 1895లో అతడు భార్యకు రాసిన ఒక ఉత్తరంలో దీనిని తీవ్రంగా ఖండించాడు. ''ఇది తన భార్య సవతితల్లి వేసిన రూమరు'' అన్నాడు.

మాటల్లో ఆదర్శాల్లో అతడు మానవాళిని బలపరచినట్లు కనిపించే వాడు. అయితే అతడికి ప్రజాస్వామ్యం అంటే ఇష్టం లేదు. ''మెజారిటీ అంటే ఏమిటి?' అజ్ఞాన ప్రజాబాహుళ్యం. తెలివి తేటలనేవి ఎప్పుడూ మైనారిటీకే చెందుతాయి.

''తెలివైన వాడి చుట్టూ ఎప్పుడూ మెజారిటీ ఉండదు. మెజారిటీ అతడిని చేరడానికి పదేళ్ళుపడుతుంది. ఈ పదేళ్ళలో అతడు అక్కడే ఉండడు. ముందుకు పోతాడు. అందుకని మెజారిటీ ఎప్పుడూ అతడిని అందుకోలేదు.

''నేను నా మొదటి పుస్తకాలు రాసినప్పుడు ఎక్కడ ఉన్నానో, గుంపులు ఇప్పుడు అక్కడ ఉన్నాయి. కాని నేను ఇప్పుడు అక్కడ లేను. నేను ఇంకెక్కడో ఎంతో ముందు ఉన్నాను''

ఇలాంటి ఆలోచనలతో ప్రజలతో, మిత్రులతో తోటి రచయితలతో భార్యతో అతడి సబంధాలు సరిగా లేవు. స్త్రీలతో గూడా అతడి సంబంధాలు అలాగే ఉన్నాయి. సిద్ధాంతం ప్రకారం అతడు స్త్రీల పక్షం. స్త్రీల స్థితిని మెరుగు పరచబడడానికి ఎంతైనా కృషి చేశాడని ఎవరైనా వాదించవచ్చు. "A Dolls' House" అనే అతడి నాటకంలో ''వివాహంలో పవిత్రత ఏమీ లేదు'', ''భర్త అధికారాన్ని ప్రశ్నించవచ్చు'' ''తనను తానెరగడం అన్నిటి కన్నా ముఖ్యం'' అనే అంశాలను నొక్కి వక్కాణించాడు. ఇది స్త్రీల ఉద్యమానికి దోహదం చేసింది. హెడా గాబ్లర్ ప్రదర్శించినట్లు ఆడవాళ్ల అనుభూతులను ప్రదర్శించడంలో అతనికి అతడే సాటి.

అందమైన యువతులు అతడి ప్రక్కన ఉండడం అతడికి ఇష్టం. యువతులంటే పదిహేనేళ్ళ వయస్సు వారితో అతడు సంక్షిప్త పరిభ్రమణ సంబంధాలు పెట్టుకొన్నాడు. యౌవనం అంటే అతడికి అత్యంత ఆసక్తి. మొదటిసారి అతడు ప్రేమలో పడింది పదిహేను సంవత్సరాల హెన్రికె హోచ్ఫల్ట్‌తో .అతడికి డబ్బు పోవడం, ఆమె తండ్రి వద్దనడంతో అది ఆగిపోయింది. ఆ తరవాత 1870లో లారా పీటర్‌సన్‌తో. తరవాత నాలుగేళ్ళకు హెల్డర్ సోల్బమ్‌తో. ఈమె వయస్సు పది సంవత్సరాలే. వయస్సుతో అతడి ''యువతి అభిరుచి'' చావలేదు. గెటే (Goethe) కు విలెమర్ అనే ఆమెపై ఉన్న అనుభూతులు అతడి కళకు యౌవనాన్ని అందించినవనే కథ అతడిని బాగా ఆకట్టుకొంది. అందంగా ఉండి, యౌవ్వనవతి అయిన ఏ అమ్మాయి అయిన అతడితో ఏ పనిఅయినా చేయించుకో గలిగేది.

అతడికి దగ్గరైన వారిలో ముఖ్యులు ఇద్దరు – ఎమిలి బార్డాక్, హెలెన్ రాఫ్లు, వీరిని అతడు 1889లో కలిశాడు. ఇద్దరూ డైరీలు రాశారు: వారికి రాసిన ఉత్తరాలు చాలావరకు

దొరికాయి. ఎమిలి పద్దెనిమిదేళ్ళ యువతి. ఆమెకంటె అతడు 43 ఏళ్ళు పెద్దవాడు. ఆమె డైరీలో ఇలా ఉంది. ''అతడి వేడి అనుభూతులు నాకు గర్వాన్ని కలిగించాయి. అతడు నాకు చెప్పే వాటిలో బలమైన అనుభూతులను కూర్చి చెప్తాడు . అతడి జీవితంలో ఎప్పుడూ నన్ను అర్థం చేసుకోవడంలో ఉన్నంత ఆనందం పొందలేదన్నాడు. నన్ను మెచ్చుకొన్నం తగా అతడు ఎవరినీ మెచ్చుకోలేదు. ప్రతి విషయాన్ని బాహాటంగా చెప్పలేమన్నాడు. నేను అతడితో ప్రేమలో పడ్డాననుకొంటాను, కాని బయటికి మాత్రం మేము అపరిచితులుగా ఉంటేనే మంచిదనుకొన్నాము'' అతడు తన భార్యకు విడాకులిచ్చి, ఆమెను పెళ్ళాడే అవకాశం ఉందని చెప్పాడు ఇ.ఎ. జకర్‌తో.

రెండవ ఆమె హెలెన్ మ్యూనిక్‌-నగరవాసి. ఈమె అతని ముట్టుకోనిచ్చేది. కాని వారి సంబంధం మాత్రం లైంగికం కాదు. సాహితీపరమైంది మాత్రమే. నలభై సంవత్సరాల తరవాత హెలెన్ రాసింది. ''ఆడపిల్లలతో అతడి సంబంధాలలో, మామూలు అర్థంలో, అవిశ్వసనీయత ఏమీ లేదు. అతడి ఆలోచనావసరాల నుంచి ఆ సంబంధాలు జనించాయి. అటువంటి ఆడపిల్లలంతా, తన నాటకాలలో ఉపయోగించుకోవడానికి అవసరమైన మూల రూపాలు **(Archetypes),** మాంసంగా రూపొందించబడిన భావాలు **(ideas – made – flesh).** అంతేకాని వారంతా వారిని వారిగా ప్రేమించడం కోసం దరిచేర్చిన నిజమైన స్త్రీలు కారు. అందుకని ఇబ్సన్ ఎప్పుడూ గూడా ఎవరితోనూ నిజాయితీగా ప్రేమలో పడ్డాడనడానికి వీలులేదు. వారినంతా తన నాటకాలలో పాత్రల క్రింద మాత్రమే వాడుకొన్నాడు.

ఉదాహరణకు ఎమిలీని "The Master Builder" లో Hilde Wangel పాత్రలోకి పరివర్తించాడు. తరవాత అతడి ఉత్తరాలు బహిర్గతమైనప్పుడు ఎమిలీని హిల్డె పాత్రగా గుర్తించారు. ఆమె నందరు 'క్రూరస్త్రీ'గా ముద్ర వేశారు.

'A Dolls' House' లో నోరా పాత్రగా పరివర్తితమైన నార్వీజియన్ స్త్రీలా కీలర్ విషయం మరీ దారుణం. ఆమెను అతడు కొద్దిసార్లే కలిశాడు. ఆమె భర్త చెప్పుచేతల్లో ఉండే మనిషి. అతడికి సహాయ పడడానికి, అతడు చెప్పినట్లు దొంగతనాలు చేసేది. ఇబ్సన్ ఆమె అణచబడ్డ స్త్రీకి ప్రతీకగా – మాంసంగా పరివర్తిత భావంగా – గ్రహించాడు. దీనితో ఆమె కుంగిపోయి, ''తాను ఆ పాత్ర కాదని' బహిరంగంగా ప్రకటించవలసిందని కోరింది. అలా ఆమె కోరినట్లు ప్రకటించినందువల్ల అతడికి వచ్చే నష్టం ఏమీ లేదు. అయినా అతడు చేయలేదు. అది అతడి హీన సంస్కారాన్నే సూచిస్తుంది.

1900లో అతడికి మూర్ఛ వచ్చింది. ఒకసారి కోపం, ఒకసారి వ్యాకులత – ఈ నమూనాతో అతడి రోగం సాగింది. తిరస్కారం, కోపాలతో ఉన్న అతడి భార్య అతనిని చూస్తూనే ఉంది. అతడి వ్యాకులత అంతా జీవిత భీమాను గురించి. అతడి శారీరక బలహీనత అతడికి చికాకు కలిగించేది. అతడికి గడ్డం చేయడానికి ప్రతిదినం మంగలి వచ్చేవాడు. అతడితో ఎప్పుడూ మాటాడలేదు. ఒకసారి మాత్రం ఆకస్మికంగా ''వికృత దయ్యం!'' అని అన్నాడు. ఇబ్సన్ 23మే 1906న మరణించాడు. చచ్చిపోయే ముందు, ''ఓ నా ప్రియమైన భార్యామణీ. నీవు నన్ను ఎంత దయతో చూశావు!'' అని అన్నాడని ఆమె అంది. ఇలా అనడం అతడి శీలంలోనే లేదు. డా. బుల్ డైరీలో ఇలా ఉంది. '' ఆ సాయంత్రం అంతా కోమాలో ఉన్నాడు. నోట మాట లేదు.''

**Praise for Sonia (Contd.)**

(Marathi) is full of glee at the discomfiture of the shouting bridge whose members were "keen to ensure their own political survival by pushing Sonia Gandhi into politics."

The other point made by several editorials is that now the Congress must give up its feudalistic ways, hold organisational elections and function in a democratic manner. As *Dinamani* (Madras) puts it, "the puppet-leader culture of the Congress must go." *Anandabazar Patrika* (Calcutta) interprets Sonia Gandhi's decision as a defeat for the forces, out to dislodge Narasimha Rao from the prime minister's post.

There is some speculation that even though she has declined to stand for election today, ultimately the grieving widow will don the political mantle of her husband. *Loksatta* (Bombay) asks: "Why did she take so long to say no? By keeping the party on tenterhooks, Sonia has only tried to expose the vulnerability of other leaders. We feel that her prolonged silence is an indication that ultimately she does wish to enter politics; not today but certainly tomorrow."

In a nasty editorial, "She will come," *Aajkal*, Calcutta's pro-Left front daily spews hatred with every word. "She made the Congress parliamentary board dance to her tune and then suddenly said: No, it is not time yet. Wait a little more. Let them know that the Narasimha Rao government is a flop; let the BJP government in Uttar Pradesh fail; let there be a vacuum all around, then she will come. This is the meaning of her high voltage drama."

The views of *Aajkal* are not shared by the rest of the press. The overwhelming consensus is that "Sonia walks tall among Congressmen," *(Dainik Jagran)*. The DMK daily, *Dinapuratchi* (Madras) which is closer to the DMK than the Congress is surprisingly effusive: "Sonia is like a fresh breeze... an excellent life partner... in a country in which every political party exploits the name of dead leaders, she has shown that Rome *Rajya* is better that those who talk of *Ram Rajya*.

MISIMI/ మిసిమి RNI Regd No.45042/90 Telugu Monthly Hyderabad-500 020

Postal Regd. No.H/SD/191

